


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 23, జూన్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# మళ్లీ నీళ్ల లొల్లి!

- బనకచర్ల పేరుతో పొలిటికల్ హైడ్రామా
- వాదోపవాదాల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్
- ఆటలో అరటిపండులా బీజేపీ
- స్థానిక సమరంలోపై చేయి కోసం పోటాపోటీ
- త్వరలో వెలువడనున్న నోటిఫికేషన్

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

బనకచర్ల ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్‌టాపిక్. మిగిలిన ప్రజాసమ స్యలన్నింటినీ పక్కకు నెట్టేసి, రెండు రాష్ట్రాల సీఎంలు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. అక్కడి నుంచే ఇద్దరం కూర్చుని మాట్లాడుకొని సమస్యల్ని పరిష్కరించుకుంటామని చెప్తున్నారు. రెండు రాష్ట్రాల సమస్యను ఢిల్లీ చుట్టూ తిప్పి, మన బలాలు, బలహీనతల్ని మోడీ సర్కార్ చేతిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాజకీయ ఎత్తుగడ ఫలించినట్టే కనిపిస్తుంది. బీజేపీకి మేం వ్యతిరేకం అని బీఆర్ఎస్ ప్రకటించినా, వారి పట్ల ప్రజల్లో అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరకు ఇదే విషయంలో కవిత రూపంలో బీఆర్ఎస్ పార్టీలోనే ముసలం పుట్టిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి, లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్లే గల్లంతై, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసే ధైర్యం కూడా చేయలేక చేతులెత్తేసిన బీఆర్ఎస్‌కు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాన్ని నిరూపించుకోవడం తప్ప నిసరి.

## ఇరాన్‌కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా : నెతన్యాహు



అక్షర విజేత,న్యూఢిల్లీ


ఇరాన్‌పై యుద్ధం మొదలుపెట్టిన సమయంలోనే తాను ఆ దేశానికి ఓ మాట ఇచ్చానని, ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకున్నానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అణ్వాయుధ దేశంగా ఇరాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ మారనివ్వబోమని చెబుతూనే ఉన్నామని గుర్తు చేశారు. అణ్వాయుధ కేంద్రాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా తాము దాడులు మొదలు పెట్టామని, లక్ష్యం నెరవేరేదాకా ఎట్టి పరిస్థితుల్లోనూ దాడులు ఆపబోమని చెప్పామని తెలిపారు.

## యోగాతో శాంతి స్థిరత్వం

- ప్రపంచ దేశాలనూ కలిపింది
- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ



## కృష్ణా నదికి వరదపోటు



అక్షర విజేత,శ్రీశైలం

మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి వరద పోటెత్తుతోంది. పైనుంచి వస్తున్న వరద నీటితో జూరాల డ్యామ్‌కు వరద నీరు చేరుతోంది. ఈ సీజన్‌లో రెండోసారి అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటోంది.

## అమెరికాకు ఇరాన్ మంత్రి వార్నింగ్



అక్షర విజేత, హైదరాబాద్:

ఫోర్డో సహా తమ దేశంలోని మూడు అణుకేంద్రాలపై దాడులు చేయడం ద్వారా అమెరికా తీవ్రమైన నేరానికి పాల్పడిందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరోపించారు. తాము శాంతియుతంగా ఏర్పాటు చేసుకుంటున్న అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేయడాన్ని ఆయన ఖండించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి దాడులు చేసిన అమెరికాకు తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. ఈ దాడులకు ప్రతీకారంగా తాము చేయబోయే గాయం

## ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో తెలంగాణ అభివృద్ధి మోడల్‌ను చాటి చెప్పిన కేటీఆర్



అక్షర విజేత, హైదరాబాద్:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో "గవర్నింగ్ ఇన్నొవేషన్ ః ఏ తెలంగాణ కేస్ స్టడీ" అనే అంశంపై ప్రసంగించిన కేటీఆర్.. తెలంగాణలో గత దశాబ్దంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన వినూత్నమైన, ప్రేరణ కలిగించే పాలన విధానాలను వివరించారు. ఈ ఫోరంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రబల నాయకత్వం, సమావేశత్మక అభివృద్ధి, సాంకేతికతలో నాయకత్వం వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్రాన్ని ఒక అభివృద్ధి మోడల్‌గా ఎలా తీర్చిదిద్దారో వివరిస్తూ విద్యార్థులు, పరిశోధకులు, ఆలోచన నాయకులను ఆకట్టుకున్నారు.

## రాబోయే రెండు,మూడు రోజులు వర్షాలు

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో రాబోయే కొన్ని రోజులు వాతావరణ పరిస్థితులు అస్థిరంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. జూన్ 22 నుండి 25 వరకు రాష్ట్రంలో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది. ఈ సమయంలో రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు మోతాదైన వర్షాలు పడే అవకాశం ఉంది. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల హెచ్చరిక ఇప్పటివరకు లేదు. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.





## ఎమ్మెల్సీ కవితకు ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్దతు

అక్షర విజేత, హైదరాబాద్:

బీసీల కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీసీలందరూ అండగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల కోసం కవిత ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, పోరాటం కూడా చేస్తున్నారని కొనియాడారు. బీసీల కోసం అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీలు కూడా కవితకు మద్దతివ్వడంతో పాటు ఆమె పోరాటానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఇజ్రాయెల్ పై ఇరాన్ ఎదురు దాడి



అక్షర విజేత,ఢిల్లీ:

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పోరు ఉధృతంగా సాగుతోంది. రెండు దేశాల నడుమ దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇంతలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా రంగంలోకి దిగడం ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసింది. ప్రస్తుతం ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడుతోంది. ప్రజలకు హెచ్చరికలు..ఇరాన్‌లోని అణుకేంద్రాలపై అమెరికా ప్రత్యక్ష దాడులు చేసిన కొన్ని గంటలకే తెహ్రాన్ స్పందించింది.

# ఎమ్మెల్సీ కవితకు ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్దతు

బీసీలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వంబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని కృష్ణయ్య మండిపడ్డారు. బీసీలకు 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందని, వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని కమిట్మెంట్‌తో పోరాటం చేయకపోతే చాలా ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.

ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గుతాయని చెప్పారు. బీసీ కాకపోయినా కవిత మన కోసం పోరాటం ప్రారంభించారని, కేవలం మన కోసం పులి మీద స్వారీకి సిద్ధమయ్యారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఆమె చేసే పోరాటాన్ని ఎవరూ తప్పుపట్టొద్దని కోరారు. అందరం ఐక్యంగా ఉద్యమం చేస్తేనే.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దిగి వస్తాయని చెప్పారు. జూలై 17న జరిగే జాగృతి రైల్ రోకోకు కచ్చితంగా మద్దతు ఇస్తామని ఎమ్మెల్సీ కవితకు ఆర్.కృష్ణయ్య హామీ ఇచ్చారు.

# కృష్ణా నదికి వరదపోటు

శ్రీశైలం డ్యామ్ నెమ్మదిగా జల కళ సంతరించుకుంటోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 60,587 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు చెప్పారు. అయితే, డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడంలేదు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని చెప్పారు.

# అమెరికాకు ఇరాన్ మంత్రి వార్నింగ్

అమెరికాకు శాశ్వతంగా గుర్తుండిపోతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా ఇలా నేరపూరితంగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇటువంటి నేరపూరిత ప్రవర్తన ఉన్న అగ్రరాజ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐరాసలోని సభ్యులకు అబ్బాస్ సూచించారు. యూఎన్ చార్టర్ ప్రకారం.. ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటూ ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. అమెరికా ప్రవర్తనను ఖండించాలని ప్రపంచ దేశాలకు అబ్బాస్ పిలుపునిచ్చారు.

# ఇరాన్‌కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా : నెతన్యాహు

**తాము మొదలుపెట్టాం.. అమెరికా పూర్తి చేసింది..**

తాము మొదలు పెట్టిన పనిని తాజాగా అమెరికా పూర్తిచేసిందని నెతన్యాహు వివరించారు. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు ఇజ్రాయెల్ ప్రజల తరఫున తాను ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇరాన్ అణు స్థావరాలపై దాడులు జరిపిన విషయం ట్రంప్ తనకు ఫోన్ చేసి చెప్పారని నెతన్యాహు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ కు ధన్యవాదాలు తెలియజేశామని వివరించారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రను మార్చేస్తుందని చెబుతూ నెతన్యాహు ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

# యోగాతో శాంతి స్థిరత్వం

**అక్షర విజేత,విశాఖ:**

యోగాతో శాంతి స్థిరత్వాన్ని సాధించవచ్చని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం విశాఖలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానికి ఏపీ సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోడీ ప్రసంగిస్తూ.. ”అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతి చ్చాయి. ఈ 175 దేశాల్లో యోగా చేయడం సాధా రణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేండ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు దీన్ని అనుసరిస్తు న్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు” అని మోడీ అన్నారు.”ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు” అని ప్రధాని పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయ వంతం చేయడంలో ఏపీ మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని మోడీ కొనియాడారు.

విశాఖ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం

”యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం” అని మోడీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఇజ్రాయెల్ పై ఇరాన్ ఎదురు దాడి

ఇరాన్ దాడులను ఇజ్రాయెల్ సైనిక దళాలు కూడా ధ్రువీకరించాయి. ఇరాన్ క్షిపణులు తమ దేశంపైకి దూసుకొస్తున్నాయని పేర్కొన్నాయి. ఆ క్షిపణులను అడ్డుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నామని వెల్లడించాయి. కాగా, ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్, జెరూసలెంతోపాటు పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ తన ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. క్షిపణులు దూసుకొస్తున్నందున పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించింది. స్థానిక అధికారుల సూచనలను పాటించాలని, తదుపరి ఆదేశం వరకు అక్కడే ఉండాలని పేర్కొంది.

# ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో తెలంగాణ అభివృద్ధి మోడల్‌ను చాటి చెప్పిన కేటీఆర్



అంతేకాకుండా, తెలంగాణ పాలన, రాజకీయాలు, అభివృద్ధి మార్గాలపై ప్రఖ్యాత ప్రొఫెసర్ మాయా ట్యూడర్‌తో జరిగిన ఆసక్తికరమైన చర్చలో కేటీఆర్ పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, మేధావులు, ఆలోచన నాయకులతో కేటీఆర్ గలవుగా మమేకమయ్యారు. ఈ వేదికపై తెలంగాణను ప్రపంచానికి చాటి చెప్పిన ఆయన ప్రసంగం శ్లాఘనీయమైంది.ఇక వచ్చే వారం రోజుల పాటు కుటుంబంతో కలిసి కొంత సమయం గడిపేందుకు విరామం తీసుకుంటున్నట్లు కేటీఆర్ తెలిపారు. పాలకుడిగా శ్రమించిన తరువాత, వ్యక్తిగత జీవితానికి కాస్త విశ్రాంతి అవసరమని ఆయన వ్యాఖ్యానించారు.

# మళ్లీ నీళ్ల లొల్లి!

అక్కడా దెబ్బతింటే, ఇక పార్టీ భవిష్యత్ పైనే అనుమానాలు తలెత్తే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. బనకచర్ల సమస్య తీవ్రమైందే. దానిపై కచ్చితంగా చర్చ జరగాల్సిందే. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు అసలు విషయాన్ని వదిలేసి నీది తప్పు అంటే, కాదు నీదే తప్పు అని రాజకీయ విమర్శలకు దిగడం ప్రజా సమస్యల్ని పక్కతోవ పట్టిస్తున్నట్టే ఉంది! కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ ప్రత్యారోపణల మధ్య బీజేపీ ఆటలో అరటిపండులా, గోడమీది పిల్లిలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం అంటూ ముక్తాయింపునిస్తున్నది.

**ఏపీ వాదన**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా బనకచర్ల ప్రాజెక్ట్‌ను సమర్థించుకుంటూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు చేసింది. వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వాడుకుంటే తప్పేంటని ప్రశ్నిస్తుంది. తెలంగాణ ప్రాజెక్టులపై ప్రత్యారోపణలు చేస్తుంది.

**కేంద్రం చోద్యం**

కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ వ్యవహారంలో చోద్యం చూస్తున్నది. అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించింది. కానీ రెండు రాష్ట్రాల మధ్య నీటివాటాల సంగతిని తేల్చకుండా, కేవలం ఈ ఒక్క సమస్యపైనే అపెక్స్ కమిటీ సమావేశం ఏంటని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నిస్తున్నది.

**బీజేపీ డబుల్‌రోల్**

బనకచర్ల జలవివాదంలో రాష్ట్ర బీజేపీ నేతలు నీళ్లు నములుతున్నారు. పైకి తెలంగాణకు అన్యాయం జరగనివ్వం అని చెప్తున్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. సమస్యను పరిష్కరించాల్సిన వారే, వారి ప్రభుత్వానికే వినతిపత్రాలు ఇచ్చుకోవడం విచిత్రం. ఇక సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన అఖిలపక్ష ఎంపీల సమావేశంలోనూ 'కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం' అని చెప్పి ఆపార్టీ నేతలు సైలెంట్ అయిపోయారు. బహుశా మోడీ సర్కారుకు చంద్రబాబు అవసరం ఆపార్టీ నేతల్ని గట్టిగా మాట్లాడనివ్వట్లేదేమో అనే చర్చ ప్రజల్లో జరుగుతున్నది.

**స్థానిక సమరం**

రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఎప్పుడో జరగాల్సిన ఈ ఎన్నికలు వివిధ కారణాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. జులై, ఆగస్టు నెలల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుంది. ఈ మేరకు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాల్లోనూ ఎన్నికల ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులతో చర్చలు జరిపారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

**ఇదీ వ్యూహం**

స్థానిక సమరంలో క్షేత్రస్థాయిలో రైతాంగాన్ని తమ పక్షానికి అనుకూలంగా మలుచుకొనేందుకు బనకచర్ల అంశం కూడా రాజకీయపార్టీల అజెండాలో చేరే అవకాశం ఉంది. రైతు పక్షపాతులం అని చెప్పుకొనేందుకు అధికార, ప్రతిపక్షపార్టీలు దీన్నే ప్రధాన అంశంగా తీసుకొని ప్రచారం చేసుకున్నా ఆశ్చర్యం లేదు.

**ట్రిబ్యునళ్లతోనే పరిష్కారం**

సారంపల్లి మల్లారెడ్డి, సాగునీటి రంగ నిపుణులు

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ సాగునీటి సమస్యలు పరిష్కరించాలి. కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ రాష్ట్ర నీటి వాటాల లెక్కలు తేల్చాలి. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీతోపాటు అపెక్స్ కౌన్సిల్ సమన్వయంతో ముందుకుపోవాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ, సమస్యల పరిష్కారం దిశగా సరైన నిర్ణయాలు తీసుకోవాలి.

**23న క్యాబినెట్‌లో చర్చ**

బనకచర్ల అంశంపై ఈనెల 23వ తేదీ జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదాలను కోరుకోవట్లేదని ఢిల్లీలో చెప్పారు. చర్చల కోసం ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని ఆహ్వానిస్తాననీ, దానిపై బీఆర్ఎస్ చేసే రాజకీయ కువిమర్శలకు భయపడేది లేదని తేల్చిచెప్పారు.

**ఇదీ సమస్య**

పోలవరం నుంచి వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నందున ఆ నీటిని రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో కృష్ణానదికి మళ్లించి, అక్కడి నుంచి 200 టీఎంసీల నీటిని మూడు భాగాలుగా 417 కిలోమీటర్ల దూరంలో నంద్యాల జిల్లాలోని బనకచర్ల ద్వారా పెన్నా బేసిన్‌కు తరలించాలనేది ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదన. దీనికే గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టారు.

**అభ్యంతరం**

ఎగువ రాష్ట్రం తెలంగాణను సంప్రదించకుండా, చంద్రబాబు సర్కార్ బనకచర్లపై డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) తయారు చేసి, అనుమతుల కోసం కేంద్రప్రభుత్వం చుట్టూ తిరగడంతో అగ్గి రాజుకుంది. అసలు నదీజలాల్లో తెలంగాణ రాష్ట్ర వాటాలే నిర్ధారణ కానప్పుడు, వరద జలాలను ఎలా లెక్కిస్తారనే దానితో వివాదం ఏర్పడింది.

**రాజకీయ ఆరోపణలు**

దీనిపై బీఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలే చేసింది. ఏపీకి దాసోహం అంటున్నారంటూ ప్రాంతీయవాదాన్ని మరోసారి రెచ్చగొట్టేలా ఆపార్టీ నేతలు ప్రకటనలు చేశారు. దీనితో సమస్య తీవ్రతను గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి మందీ మార్బలంతో ఢిల్లీ వెళ్లి కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి బనకచర్లను అడ్డుకోండని విజ్ఞప్తి చేశారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులకు సన్మానం...



**అక్షరవిజేత, దేవరకొండ**

దేవరకొండ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన పద్మశాలి సంఘం నాయకులు విద్యార్థుల మార్కులు

చిలుకూరి.అక్షర 982/1000 తండ్రివెంకటేశ్ తల్లి జ్యోతి,
చేరుపల్లి. ప్రణతి 462/470
తండ్రిరాజేష్ తల్లి రమ్య,
గుర్రం. రాకేష్ 987/1000
తండ్రి శేఖర్ మానస,
పున్న. దుర్గా భవాని 991/1000
తండ్రి రమేష్ విజయ లక్ష్మీ,
తిరిందాసు.పావని 981/1000
సత్యనారాయణ అరుణ,
చిలివేరు. శ్రీవత్స 982/1000
పుల్లయ్య నిర్మల,
పులిజాల. శ్రీ చందన 953/1000
తండ్రి పాండు వనజ,
చిలుకూరి. రేవంత్ 468/470
తండ్రి నర్సింహా మాధవి,

గడ్డం. ఝాన్సీరాణి పీహెచ్డీ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ తండ్రి గడ్డం బిక్షమయ్య అంబికా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు యువజన నాయకులు పద్మశాలికుల బంధువులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే రెండు, మూడు రోజులు వర్షాలు..

రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారలు పేర్కొన్నారు. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల కురుస్తాయని హెచ్చరిక లేనప్పటికీ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.దేశంలోని దక్షిణ, మధ్య ప్రాంతాలలో చురుగ్గా ఉండే ద్రవిడ రుతుపవనాల ప్రభావం కారణంగా ఈ వాతావరణ మార్పులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. జూన్ 26 నుండి వర్షపాతం తగ్గే సూచనలు ఉన్నాయని %×వీణ% వెల్లడించింది. అయితే, ప్రజలు స్థానిక వాతావరణ సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీనీ వీడి బీజేపీలో చేరిన కూన సంతోష్ కుమార్

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్ గౌడ్**



**అక్షర విజేత: చిగురుమామిడి :**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన కూన సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురి అయిందనీ అంతేకాకుండా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఎవరికి వారు యమునా తీరన్నట్టుగా వ్యవహరిస్తున్నారాని.కార్యకర్తలను పట్టించుకునే నాథుడే లేడన్నారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ కూన సంతోష్ కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు.వీరికి బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్ గౌడ్ బీజేపీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.దీనిని ఇందుర్తి గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు స్వాగతించారు.అనంతరం కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో భారత జనతా పార్టీ కోసం గతంలో పనిచేయడం జరిగిందినీ అంతే కార్యదీక్షతో భవిష్యత్తులో కూడా పనిచేయడంమే కాకుండా స్థానిక ఎలక్షన్లో చిగురుమామిడి మండలంలో అత్యధిక సర్పంచి స్థానాలను ఎంపిటిసి,జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కోకొండ శ్రవణ్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గట్టు యెల్లయ్య కార్యదర్శి నడిగొట్టు కిరణ్, బూత్ అధ్యక్షులు బుర్ర సత్యనారాయణ, కార్యదర్శి వంశీ కృష్ణ , సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్, సి హెచ్ లక్ష్మణ్, పోతరవేణి మహేష్, కన్నం శ్రీనివాస్,శేఖర్ ,సతీష్, అరుణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గోనారు

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# అన్నదాతల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- 92,000 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగునీరు.
- ముందస్తు నీటి విడుదలతో అన్నదాతల ఆనందం.
- భీమ ఫేస్ 2 కెనాల్ కు నీటిని విడుదల చేసిన దేవరకద్ర, వనపర్తి, శాసనసభ్యులు.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అన్నదాతల శ్రేయస్సునే పరమావదిగ నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారులిబి

ఆదివారం భీమ ఫేస్ 2 స్టేజ్ 1 వద్ద వారు మోటార్లను ప్రారంభించి సాగునీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, లాంటి అనేక పథకాలతో నేడు గ్రామ గ్రామాణ ప్రభుత్వ పండగ వాతావరణం నెలకొందని వారు పేర్కొన్నారు. భీమ పేస్ 2 ద్వారా ఒక నెల ముందుగా నీటిని విడుదల చేస్తున్నామని దీంతో అన్నదాతలు ముందస్తు తూకాలు, నారుమడులు తయారు చేసుకోవచ్చని వారు సూచించారు.రామన్ పాడు ప్రాజెక్టు పూర్తిగా నిండి ఉండడంతో నేడు బీమా పంప్ హౌస్ లోని మోటార్లను ప్రారంభించామని వారు తెలిపారు.12 మెగావాట్ల సామర్థ్యం గల ఈ మోటర్లు 750 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తాయని



వారు తెలిపారు.

ఈ నీటి ద్వారా దేవరకద్ర నియోజకవర్గంలోని 22వేల ఎకరాలకు.వనపర్తి నియోజకవర్గం లోని 18 వేల ఎకరాలకు.కొల్లాపూర్ నియోజకవర్గం లోని 52 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు వారు త

తెలిపారు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ కేశవరావు, డి ఈ కిరణ్ కుమార్, ఏ ఈ లు మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వర యాత్రలో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యులు



**అక్షర విజేత ,గణపురం:**

గణపురం మండలం

ధర్మారావుపేట గ్రామానికి చెందిన శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యులు భారత దేశం లోని తమిళనాడు రాష్ట్రము లోని ప్రసిద్ధి గాంచినా పరమ పవిత్ర మైన రామేశ్వర క్షేత్ర విహార యాత్రలో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యులు ప్రతి సంవత్సరం దేశం నలుమూలల దేవాలయాలు సందర్శించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈ సంవత్సరం దక్షిణ భారత దేశం పుణ్యక్షేత్రలు అనంత పద్మనాభ స్వామి, మధుర మీనాక్సీ, శ్రీరంగం తిరుచనూరు, కన్యాకుమారి, జంబూకేశ్వర్, తాంజవుర్ లాంటి దేవాలయాలు దర్శించినట్టుగా శ్రీ ఉమామహేశ్వరసేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.ఈ యాత్రలో ఆకుల రవీందర్, దామోదర్,బెనికి రాజు,సింగం రాజవిరు,పనికెలాశివకృష్ణ, మొగిలి, బండి రాజు,ఆకుల సుజాత, స్వర్ణలత, లావణ్య, సులోచన, సారలక్ష్మి, బెనికి స్వాతి, వసంత,అన్నపూర్ణ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# లంబాడిపల్లెలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు





**అక్షర విజేత:చిగురుమామిడి:**

చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రతి గడప నుండి నెత్తిన బోనం పెట్టుకొని డప్పు చప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య గొర్రెపోతులు,కోడిపుంజులు తీసుకొని ఆలయం వద్దకు చేరుకొని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా పిల్లా జెల్లతో కలిసి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు.భవిష్యత్తులో యాదవ సంఘం సభ్యులం మరింత ఐక్యతతో మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తామని యాదవ్ కులస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు చందబోయిన సంపత్ యాదవ్, నక్క ఓదెలు యాదవ్, చందబోయిన ఎల్లయ్య,చందబోయిన పరశు రాములు,చందబోయిన శ్రీనివాస్,చందబోయిన రాజు, జీల రాజు,నక్క రాజేందర్,జీల రేవంత్,నక్క నాగరాజు,చందబోయిన బాలయ్య,వెంకయ్య,కారోబార్ చందబోయిన పరశురాములు, చందబోయిన కనకయ్య,చందబోయిన హరీష్, మండల నాగయ్య,జీల అనిల్, నక్క ఓదెలు,నక్క హరీష్, చందపోయిన నాగరాజు, చందబోయిన పవన్,కొమురయ్య చందబోయిన రాజు,తదితరులు పాల్గొన్నారు.



## ఓల్డ్ బోయిన్పల్లిలో డ్రైవర్స్ కోసం హెల్త్ ఇన్సూరెన్స్ ప్రకటన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్పందన



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో ఆదివారం స్కూల్ వ్యాన్ డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని కలిసి తమ ఆరోగ్య భద్రత కోసం హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ స్పందిస్తూ, డ్రైవర్లను మరియు వారి కుటుంబాలను కవర్ చేసేలా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఏ ఒక్క డ్రైవర్ కూడా వైద్య ఖర్చుల భారం మూటగట్టుకోకూడదనే దృష్టితో తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో క్యాబ్ డ్రైవర్స్ యూనియన్, స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు భారీగా హాజరై కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా కురుమయ్య

**అక్షరవిజేత, చిన్నంబావి :**

చిన్నంబావి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా నియమించిన బొగ్గు కురుమయ్యను వాల్మీకి సోదరులు ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలోనీ వాల్మీకి సోదరులు ఒక పార్టీ ముఖ్య నాయకున్ని అన్ని పార్టీల వాళ్ళు సత్కరించడం మహాద్భుతమైన అనుభూతిని ఇచ్చిందన్నారు. బిజెపి పార్టీ తనపై నమ్మకంతో మండల స్థాయిలో ఉన్నత పదవికీ అవకాశం కల్పించిందని పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరిస్తామని,పార్టీ బలోపే థానికి కృషి చేస్తానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ,సుధాకర్ నాయుడు,సత్యనారాయణ,రాజ్ కుమార్,తిరుపాలు, వెంకటేష్ నాయుడు,మధు,గోపినాయుడు తదితరులు పాల్గొన్నారు.



# హమాలి కార్మికులు కూలీ రేట్లు పంచాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

**అక్షర విజేత బూర్గంపాడు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాడు మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా అమాలి కార్మికులకి రేట్లు పెంచుకోవాలని పెంచాలని. వారికి ఇన్సూరెన్స్ బీమా చేయాలని,ఉదయం ఏడు గంటలకి వచ్చి సాయంత్రం ఏడు గంటల దాకా పనిచేస్తున్నామని కనీసం కూలీ పడట్లేదని అమాలి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు.యజమానియం తో కార్మికుల తోటి రేట్లు పెంచుకోవడానికి మరొకసారి కూర్చొని మాట్లాడాల్సి ఉందని అన్నారు. సుముఖంగా అమాలి కార్మికులు ఉన్నారని జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయించు కొన్నామని మళ్లీ ఒకసారి కూర్చొని రేట్లు నిర్ణయించుకో వటం జరుగుతుందని అన్నారు, జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



కెవిపి ఎస్ మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు వీరన్న హనుమంతు భాష సతీష్ వెంకటేష్ లక్ష్మణరావు వెంకన్న నవీన్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు,

## కౌన్సిలర్ అభ్యర్థనకు స్పందించిన మున్సిపల్ కమిషనర్..!





**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ ఒకటో వార్డు పరిధిలోని పలు వార్డు ప్రజల అవసరాల దృష్ట్యా ..శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని మాజీ ఒకటవ వార్డ్ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ అభ్యర్థన మేరకు.. ఆదివారం రోజు కమిషనర్ స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించగా.. మున్సిపల్ సిబ్బంది సదరు శానిటేషన్ పనులు చేయించారు. అనంతరం బోరింగ్ రిపేరు కూడా చేపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ తో పాటు మునిసిపల్ సిబ్బంది వేద ప్రశాంత్, వార్డు సభ్యులు, జవాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి చిన్ననాటి మిత్రుల ఆర్థికసాయం

**రూ.40 వేలు సహాయం అందించి అండగా నిలిచిన టెన్త్ బ్యాచ్. ఆపదలో మేమున్నామని ఆదుకున్న సహచర మిత్రులు. గోమారం 2011-12 టెన్త్ బ్యాచ్ ను అభినందించిన గ్రామస్తులు.**



**అక్షర విజేత, శివంపేట.**

ఆపదలో ఉన్న చిన్ననాటి స్నేహితురాలి కుటుంబానికి తమవంతు సహాయం అందించాలనే ఒక గొప్ప సంకల్పంతో మంచి కార్యాన్ని నిర్వర్తించారు గోమారం హైస్కూల్ 2011-12 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు..మండలంలోని గోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 వ సంవత్సర%శీ%లో పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన వడ్ల మాధవి తన సహచర విద్యార్థులతో కలిసి చదువుకుంది.వడ్ల మాధవిని ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్, మియాపూర్ కు చెందిన వడ్ల యాదగిరికి ఇచ్చి 2013 లో వివాహం జరిపించారు. కాగా వారికి ఇద్దరు ఆడ పిల్లలు సంతానం.అనారోగ్య కారణాలతో మాధవి భర్త యాదగిరి మరణించగా,సిటీ ప్రాంతం కావడంతో మాధవి ఇద్దరు పిల్లలను పెంచడం ఇబ్బందిగా మారింది. దీంతో చేసేదేమి లేక తన ఇద్దరు పిల్లలను తీసుకుని తల్లిగారి ఊరైనా పెద్దగొట్టిముక్కలకు వచ్చి కూలీ పనులు చేస్తూ పిల్లలను చదివిస్తూ దుర్భరమైన పరిస్థితిలను ఎదురుకొంటున్న విషయం తెలుసుకున్న గోమారం 2011-12 టెన్త్ బ్యాచ్ మాధవితో కలిసి చదువుకున్న మిత్రులందరూ కలిసి ఆదివారం రూ 40 వేలు సాయమందించి కొండంత అండగా నిలిచారు.తన ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని తన కుటుంబానికి సహాయం అందించిన టెన్త్ బ్యాచ్ మిత్రులకు మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక సహాయం అందించిన మాధవి చిన్ననాటి మిత్రులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో మాధవి చిన్ననాటి మిత్రులు, కుంట నగేష్, ఏనుగు ఎల్లారెడ్డి, తాటి సాయికిరణ్,కుమ్మరి నాగరాజు,గుండ లక్ష్మణ్, కుమ్మరి ఆంజనేయులు, కుక్కల శ్రీకాంత్, కుమ్మరి అనిల్, మన్నే ప్రశాంత్, గుండ రమేష్, గుండ శ్రీకాంత్,గోరకంటి స్వామి,మన్మథరెడ్డి, జిట్టా శ్రీకాంత్ పోతగాళ్ళ నరేష్, నీరుడి శ్రీకాంత్, చెంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..ఎస్సై రమేష్ కుమార్

**అక్షర విజేత ఎర్రుపాలెం:**

మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై రమేష్ కుమార్ వాహనదారులకు హెచ్చరించారు.మాదక ద్రవ్యాలకు యువత బానిసలై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారన్నారు.ఆ మహమ్మారిని నిర్మూలనే మన అందరి బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సోమవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ దగ్గర వాహన తనిఖీల్లో భాగంగాఎస్ఐ మాట్లాడుతూ మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవిస్తున్నాయని, దాని బారిని పడకుండా యువత తగు జాగ్రత్తలు పాటించి తమ గమ్యానికి సురక్షితంగా చేరాలని వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు.వాహనదారులు లైసెన్సు తగు పత్రాలు లేకుండా వాహనాలు నడపొద్దని అలా చట్టాన్ని ధిక్కరించి ప్రవర్తిస్తే చట్ట పరంగా కఠినచర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు




# జిల్లా పద్మశాలి సంఘం కోసం గంగస్థాన్ ఫేజ్‌లో అర ఎకరం స్థలాన్ని త్వరలో అందజేస్తాం

**పద్మశాలిల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా పద్మశాలి సంఘం కోసం గంగస్థాన్ ఫేజ్-2, ఉత్తర తిరుమల దేవస్థానం సమీపంలో అర ఎకరం స్థలాన్ని కేటాయించి, కలెక్టర్ ద్వారా సీసీఎల్ కు పంపించి పత్రాల ప్రక్రియ పూర్తయ్యిందని , త్వరలోనే ఆ స్థలాన్ని సంఘానికి అందజేస్తామని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. రేకులపల్లి భూపతిరెడ్డి హామీ ఇచ్చారు. నిజామాబాద్ నగరంలోని మాధవనగర్లో గల బీఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన పట్టణ పద్మశాలి సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ, పద్మశాలిల పట్ల తనకు ప్రత్యేక గౌరవం, అభిమానం ఉందని, పద్మశాలీల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. రూరల్ నియోజకవర్గంలోని బోర్గంలో పద్మశాలి సంఘం కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.10 లక్షలు తన ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా పద్మశాలి సంఘం కోసం గంగస్థాన్ ఫేజ్-2, ఉత్తర తిరుమల దేవస్థానం సమీపంలో అర ఎకరం స్థలాన్ని కేటాయించి, కలెక్టర్ ద్వారా సీసీఎల్ కు పంపించి పత్రాల ప్రక్రియ పూర్తయ్యిందని పేర్కొన్నారు. త్వరలోనే ఆ స్థలాన్ని సంఘానికి అందజేస్తామని హామీ ఇచ్చారు. పద్మశాలిల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు పెంట దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్, ఇతర కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పద్మశాలి



సంఘం తరపున ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, సహకార సంఘాల కార్పొరేషన్ చైర్మన్ మానల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్, నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ఉప్పు గంగారెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, 26 తర్వాల పద్మశాలి కార్యవర్గ సభ్యులు, భారీ సంఖ్యలో పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప సభ విజయవంతం

**ఎంపీ ఈటల రాజేందర్ ప్రసంగం రాజకీయ దిశను మార్చింది**





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ పాలనకు 11 సంవత్సరాలు మరియు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడిగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో "వికసిత్ భారత్ సంకల్ప సభ" విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డా.కే లక్ష్మణ్, పార్టీ పార్లమెంటరీ బోర్డు మెంబర్ సునీల్ బన్సల్, పార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సిహెచ్ విద్యాసాగర్ రావు, మాజీ గవర్నర్ ఆలేటి మహేశ్వర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సభలో మాట్లాడుతూ, "బలమైన నాయకత్వం, ప్రజలపై ప్రేమతో ముందుకు వెళ్లే పాలనకు మోడీ గారి ప్రభుత్వమే నిదర్శనం. జీఎస్టీ, కరోనా సమయంలో తీసుకున్న నిర్ణయాలు, 81 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ, ఆపరేషన్ సింధూర్... ఇవన్నీ భారతదేశం ఎలా అభివృద్ధి చెందుతోందన్న దానికి సాక్ష్యాలు," అని స్పష్టం చేశారు. అలాగే, కాంగ్రెస్ పాలనపై ఆయన విమర్శలు గుప్పిస్తూ, వారి చరిత్ర స్కాములతో నిండి ఉందని, మిలటరీ జీప్‌ల కొనుగోలు నుంచే అవినీతి మొదలైందని ఆరోపించారు. "రేవంత్ రెడ్డి వంటి నాయకులు తెలంగాణ ఆత్మగౌరవాన్ని నాశనం చేస్తున్నారు. బీజేపీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు, కానీ అవినీతికి మాత్రం తీవ్రంగా వ్యతిరేకం" అని అన్నారు. డిజిటల్ ఇండియా, అమృత్ నగరాలు, స్మార్ట్ సిటీలు, రోడ్లు అన్నీ కేంద్రమే తెచ్చిందని తెలిపారు. "రాజకీయాలు శాశ్వతం కాదు... కానీ మానవ సంబంధాలు శాశ్వతం, ప్రజల అభివృద్ధే మా లక్ష్యం" అని నిశ్శబ్దంగా చెప్పారు.

సభ ముగింపు సందర్భంగా "తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగురుతుంది" అంటూ ధీమాగా ముగించారు.

## బండ లేమూర్-పొర్లగడ్డ రోడ్డును తాత్కాలికంగా రిపేర్ చేశాం.

**వెంటనే ఆర్టీసి బస్సు ను నడిపించాలి మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ.**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

వారం రోజుల క్రితం కురిసిన వర్షానికి బండ లేమూర్ పొర్లగడ్డ రోడ్డు కొట్టుకుపోయి ఆర్టీసీ బస్సు అగిపోయినందున ఆ రోడ్డుపై మట్టి పోసి రిపేర్ చేయడం జరిగింది. వెంటనే అపివేసిన ఆర్టీసి బస్సును నడిపించాలని మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, డాక్ తండా మాజీ సర్పంచ్ కొర్ర శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోచమోని కృష్ణ మాట్లాడుతూ వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు బండ లేమూర్ పొర్లగడ్డ రోడ్డుపై గుంతలు, వారెలు పడి రాకపోకలకు ఆటంకం ఏర్పడి ఆర్టీసీ బస్సు ను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా యాధాద్రి, నల్లగొండ జిల్లాలకు చెందిన అనేక గ్రామాల ప్రజలకు ఇక్కడ నడుస్తున్న ఆర్టీసీ బస్సు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు. ఈ బస్సు ఆపివేయడం వలన ప్రజలకు అసౌకర్యంగా ఉన్నదని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆ రోడ్డుపై మట్టి పోసి చేసి బస్సు నడిచేలా చేయడం జరిగింది. కావున ఆర్టీసీ బస్సును నడపాలని కోరారు. తాత్కాలికంగా రిపేర్లు చేస్తే ప్రతిసారీ వర్షాకాలంలో కొట్టుకపోతుందని అన్నారు. శాశ్వితంగా ఉండేటట్లు బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం చేయాలని స్థానిక ఎంపి, ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

## భూ భారతి దరఖాస్తు గడువును పొడిగించాలి

**అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్**



**అక్షర విజేత,గణపురం:**

గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం గణపురం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి లో ప్రజలు, రైతులు తమ భూముల పట్టాలు చేయించడానికి అవకాశం ఇచ్చినందుకు దరఖాస్తులు చేసుకుంటున్నారు.ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకునే వారికి సమయం సరిపోవడం లేదని వారికి కూడా అవకాశం కల్పించుట కు గడువు జూలై 10వ తారీఖు వరకు గడువు పెంచాలని పేద ప్రజలు, రైతుల తరపున జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించాలని తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మామిడి శెట్టి రవీందర్, దూడపాక శ్రీనివాస్, మేడిపల్లి నవీన్, బండి శ్రీనివాస్ ,ఇంజపెల్లి రవి కుమార్ పాల్గొన్నారు.

## మహిళా అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బోధించడానికి అర్హులైన మహిళా అభ్యర్థులు జూన్ 27 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఫిజిక్స్ ,స్టాటిస్టిక్స్ , హిస్టరీ,, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. సంబంధిత పీజీలో 55% మార్కులు, నెట్ లేదా సెట్ అర్హతతో పాటు మూడేళ్ల బోధనా అనుభవం అవసరమన్నారు. వివరాలకు 9441169432, 8500545585 నంబర్లను సంప్రదించాలన్నారు.

# పద్మశాలి అంటే నాకు ఎంతో అభిమానం

## నిజామాబాద్ నగరాన్ని సుందరీకరణ చేసి తెలంగాణలో టాప్ వన్ లోకి తీసుకు వచ్చా మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

గత కెసిఆర్ ప్రభుత్వంలో తాను అర్బన్ ఎమ్మెల్యేగా అత్యధికంగా నిధులు పద్మశాలి సంఘానికె మంజూరు చేశానని, 10 ఏళ్లలో నిజామాబాద్ నగరాన్ని సుందరీకరణంగా చేసి తెలంగాణలో టాప్ వన్ లోకి తీసుకురావడం జరిగిందని నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాధవ నగర్ బి ఎల్ ఎన్ గార్డెన్లో నిర్వహించిన పట్టణ పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణేష్ బిగాల హాజరై మాట్లాడుతూ పట్టణ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ పోరాడుతానని అన్నారు. నిజామాబాద్ పట్టణం కేసీఆర్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎనలేని అభివృద్ధి చేయడం జరిగిందని 10 ఏళ్లలో నిజామాబాద్ తెలంగాణలోనే నెంబర్ వన్ పొజిషన్లో ఉందని అన్నారు. పద్మశాలీలు అంటే నాకెంతో అభిమానం అందుకే వారికి అత్యధికంగా నిధులు ఇవ్వడం జరిగిందని, ప్రతి తర్పకు 5 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. కళ్యాణ మండపాలు, బడులకు నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. స్మశాన వాటిక లకు 10 లక్షల రూపాయలు మొత్తం 8 కోట్లనర రూపాయలను పద్మశాలి సంఘాలకే ఇవ్వడం జరిగిందని అన్నారు. పదవిలో లేకున్నా ప్రజలతోనే ఉంటా ప్రజల కోసం కష్టపడతా పోరాడుతానని తెలిపారు. ఇప్పుడు ఇచ్చే పరిస్థితుల్లో లేకున్నా రానున్న రోజుల్లో ఎన్నికలు వస్తాయి అప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అంటే ఏలా ఉంటుందో చేసి చూపిస్తామని అన్నారు. తెలంగాణలో నిజామాబాద్ అంటే ఒక అభివృద్ధి అని బిగాల అంటే మిస్టర్ ఫర్ఫెక్ట్ మిస్టర్ డెవలప్మెంట్ అని అనుకుంటున్నారని, నిరంతరం ప్రజలకు పద్మశాలి సంఘాలకు, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారికోసం పోరాడుతానని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గమైన పద్మశాలి సంఘం నగర అధ్యక్షులు పెంట దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు ఎనుగందుల మురళి, కన్నా దుబ్బారాజం, బాగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి అవధూత రాములు, ఎనుగందుల సుభాష్, బుస రవి, ప్రచార కార్యదర్శి బుస శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కస్తూరి గంగరాజు లకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మాజీ నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు గణేష్ బిగాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యపాల్, బిల్లా మహేష్, సిర్ప రాజు, ప్రభాకర్ రెడ్డి సుజిత్ సింగ్, దండు శేఖర్, సత్యప్రకాశ్, పరమేష్, సురుకుట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు

## 12(టి) కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నయ్యర్

## ఐఎన్సిసి 12(టి) బెటాలియన్ ఆధ్వర్యంలో యోగ డే



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

అంతర్జాతీయ యోగా డే సందర్భంగా నిజామాబాద్ ఎన్ సి సి 12( టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నయ్యర్ ఆధ్వర్యంలో స్థానిక సీఎస్ఐ మైదానంలో యోగ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని 17 కళాశాల, పాఠశాలల యూనిట్ విద్యార్థులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నయ్యార్ మాట్లాడుతూ యోగ వల్ల మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చని, యోగాను ప్రత్యేక సమయం అంటూ ఏమీ లేదని మన ప్రతిరోజు కార్యక్రమంలో దీనిని ఒక భాగంగా పెట్టుకొని సమయం కేటాయించి యోగ చేయాలని కోరారు. యోగ ఏకాగ్రతను పెంచుతుందని, ఉద్యోగాలలో నిజ జీవితంలో ఇది మనకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎన్సిసి క్యాడెట్స్ తో యోగాసనాలను స్వయంగా చెపించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఓ కెప్టెన్ ఎం రాజేశ్వర్ మధుబాబు , రామస్వామి, ప్రమీల, బెటాలియన్ సిబ్బంది , కేర్ టేకర్ పి ఏ స్టాఫ్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్ లతో భేటీ అయిన జిల్లా కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**


నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆదివారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు బి. మహేశ్ కుమార్ గౌడ్ తో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి భేటీ అయ్యారు. రోడ్లు – భవనాల శాఖ అతిథి గృహం వద్ద వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లతో కలెక్టర్ భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. జిల్లా ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, కొత్త పరిశ్రమల స్థాపనకు అందుబాటులో ఉన్న అవకాశాలు తదితర విషయాలపై పరస్పరం తమ అభిప్రాయాలు పంచుకున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికార యంత్రాంగం చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందేలా చూస్తామని షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్ గౌడ్ లు తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశ వేణు, సహకార యునియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ ఛైర్మన్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# జాగా లేని పేద ప్రజల సొంతింటి కల కలేనా..

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**




నిజామాబాదు నగర యాదవ సంఘం ఇంద్రపురి కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ నిజామాబాదు అర్బన్ ప్రజలు గత 11 ఏళ్లుగా సొంత ఇంటి కల సాకారం కోసం ఎదురుచూస్తుంటే అప్పటి, ఇప్పటి ప్రభుత్వాలు ప్రజలకు మొండిచేయి చూపిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు, జాగా ఉన్నవాళ్లకు 5 లక్షలు ఇస్తామని ప్రజలకు చెప్పి మాట మర్చి జాగా ఉన్నవాళ్ళకే ఇస్తామని అంటున్నారని, అయితే జాగా లేని అర్బన్ పేదల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని గడిచిన సంవత్సరంలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఈ సంవత్సరం 3500 ఇస్తామని ఇప్పుడు 234 ఇండ్లకే మంజూరు ప్రత్రాలు ఇవ్వడం సంతోషమే కానీ మిగతా వాటి సంగతేమిటని షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ ను ప్రశ్నించారు. అసెంబ్లీలో ఇందూర్ అర్బన్ నియోజకవర్గనికి గత సంవత్సరం, ఈ సంవత్సరం కలిపి 7 వేలు మంజూరు చేయాలనీ కోరడం జరిగిందని అన్నారు కానీ మూడు వేల ఐదు వందల ఇండ్లు కూడా భర్తీ చేయకపోవడం బాధాకరం అన్నారు. నాగారంలో, కలెక్టర్ బై పాస్ లో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని అసంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని వాటిని మరమ్మతుకు నిధులు కేటాయించమని హౌసింగ్ మంత్రి పోగులేటికి విన్నవిస్తే దసరాకే పునఃనిర్మిస్తామని చెప్పి ఇప్పటికి అదేస్థితిలో ఉన్నాయన్నారు. షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులు చేసి అర్హులైన వారికీ కేటాయించాలని విజ్ఞప్తి చేసారు. ప్రధానమంత్రి అవస్ యోజన పథకం డబ్బులతో కలిపి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే మోదీ గారి ఫోటో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు నిజామాబాద్ నుడా ఛైర్మన్ కేశవేణు, కార్పొరేషన్ ఛైర్మన్లు తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్డీఒ మహిళలు పాల్గొన్నారు.

# కుల వృత్తులను కాపాడాలి

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కార్పొరేట్ సెలూన్ లకు వ్యతిరేకంగా మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణుల భారీ ర్యాలీ**

**అక్షర విజేత ఖమ్మం:**

తరతరాలుగా కులవృత్తినే నమ్ముకుని అనేక జాతులు తమ జీవనవిధానాన్ని కొనసాగిస్తున్నాయని కులవృత్తులను కాపాడాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. కులవృత్తులను కాపాడడానికి ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా చదువు ఉద్యోగాలను వదిలేసి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కులవృత్తినే నమ్ముకొని జీవన విధానాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. కానీ కొన్ని కార్పొరేట్ శక్తులు కులవృత్తులను కొల్లగొట్టేందుకు కార్పొరేట్ సెలూన్లను ఏర్పాటుచేసి యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సెలూన్ లు లాభాల వరకే పని చేస్తాయని ఇది సమాజానికి మంచిది కాదని హితవు పలికారు. ప్రజలతో మమేకమై ప్రతి కార్యక్రమంలో కులవృత్తులను కాపాడుకుంటూ ప్రజా సేవలో భాగంగా పనిచేసే కులాల వారికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. కార్పొరేట్ శక్తులకు అవకాశం ఇస్తే మంచి చెడులకు అవకాశమే ఉండదన్నారు. కార్పొరేట్ సెలూన్లను తొలగించే వరకు పోరాడుతామని, దీనిని జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి కులవృత్తులను కాపాడుకుంటామని అన్నారు. కులవృత్తులపై ఆధారపడిన వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని ముగ్గురు మంత్రులకు విన్నవించామని వారు సానుకూలంగా స్పందించారని జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు, నగర సభ్యులు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు ఘనత కెసిఆర్ దే.!

## నిర్ణీత సమయంలో సాగునీరు అందించిన ఘనత కె.సి. ఆర్ ది. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి. మాజీ వ్యవసాయశాఖ మంత్రి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

నేటి పాలకులు ప్రాజెక్టుల వల్ల కలిగే ప్రయోజనాలు పక్కకు పెట్టీ,మతం పేరుతో,మనుషుల బలహీనతలతో పాలన చేస్తున్నారు.నీళ్ల ప్రాధాన్యత తెలియజేసింది తెలంగాణ పాలకులు.సకల జీవరాశుల జీవనం కోసం సారవంతమైన భూములు పరిరక్షణ కోసం ప్రాజెక్టుల నిర్మాణాన్నికి నాంది పలికింది తెలంగాణ పాలకులు. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి. మాజీ వ్యవసాయశాఖ మంత్రి. అన్నారుతెలంగాణ సోషల్ ఫౌండేషన్( టి ఎస్ ఎఫ్ ) ఆధ్వర్యములో తెలంగాణ లవనరులు .వ్యవసాయం...నాడు,నేడు,రేపు రౌండ్ టేబుల్ సమావేశం హైద్రాబాద్ షోయబ్ హాల్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఓటెందు.నరసింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్ల ప్రాధాన్యత,నేటి పాలకులు సాగునీటి నిల్వలో నిర్లక్ష్యం చేస్తున్న విధానాలను సోదాహరణంగా వివరించారు.వందల ఏండ్ల క్రింద సాగునీటి ప్రాజెక్టులు లేనందున వృథాగా పోతున్న నీళ్ళ వల్ల సారవంతమైన భూములు కొట్టుకుపోయి సముద్రములో కలవడం మిగతా భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోవడం,సకల జీవరాశుల జీవనం దుర్భేద్యం కావడం గమనించిన నాటి తెలంగాణ పాలకులు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి నీటిని నిల్వ చేసి భావితరాల భవిష్యత్తు కోసం బాటలు వేశారని కొనియాడారు.నేటి పాలకులు ముందుచూపు లేకుండా వ్యవహరించడంతో మనకు దక్కాల్సిన నీటి వాటాలు ఇతర రాష్ట్రాలకు తరలుతున్నాయని దుయ్యబట్టారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాగార్జున సాగర్,శ్రీశైలం,జూరాల వంటి ప్రాజెక్టులు కట్టడానికి పాలకులు 20,30, 40ఏండ్లు సాగదీసారని కానీ కె.సి.ఆర్ మూడున్నర ఏండ్లలో కాళేశ్వర్ ప్రాజెక్ట్ నిర్మించి కోటి ఎకరాలకు నీళ్లు అందించి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల నిర్మాణం 90శాతం పూర్తి చేశారని ప్రస్తుత పాలకులు మిగిలిన 10శాతం పనులు కూడా చేయలేకపోతున్నారు అని దుయ్యబట్టారు.

ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోవు తరాలు మరో గ్రహం మీద ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం వస్తుందని జోస్యం చెప్పారు.ఓటెందు.నరసింహ రెడ్డి సి.పి.ఎం కార్యదర్శి జాన్ వెస్లీ,శ్రీధర్ రావు దేశ్పాండే,వేణుగోపాల్ స్వామి,అయాచితం.శ్రీధర్,తన్నీరు.వెంకటేశం పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ బిడ్డ ప్రొఫెసర్ల జయశంకర్ కు సముచిత స్థానం ఇవ్వాలి



అక్షర విజేత ఖమ్మం:

విశ్వబ్రాహ్మణ కులస్తుల ముద్దుబిడ్డ తెలంగాణ ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలు ఖమ్మం నగరంలోని 16 వ డివిజన్ లో గల ఆయన విగ్రహం వద్ద ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గౌరోజు వసంత బాబు ఉపాధ్యక్షులు విజయ గిరి సదానంద చారి ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు కోశాధికారి నందిగామ వీర బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సోదరుడు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో విశ్వబ్రాహ్మణ సోదరులు ఎంతోమంది ఆత్మ బలిదానాలు చేసుకొని రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు వల్ల ఈ రాష్ట్రానికి వనగూరే ప్రయోజనాలు నీళ్లు నిధులు నియామకాల గురించి ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా చెప్పిన జాతిరత్నం ప్రొఫెసర్ జయశంకర్. పార్టీలకతీతంగా ప్రతి తెలంగాణ బిడ్డకు న్యాయం జరగాలని ఉద్దేశంతోనే వారు ఉద్యమం కొనసాగించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్లారా చూడటానికి ఈరోజు జయశంకర్ గారు మన మధ్య లేకపోవడం మన దురదృష్టం. వారు కలలు కన్నా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావమై 11 సంవత్సరాలు కావస్తున్న ఈ రాష్ట్రం కోసం అసువులు బాసిన విశ్వబ్రాహ్మణ సోదరులకు సరైన న్యాయం జరగలేదని భావిస్తున్నాం ఇకనైనా విశ్వబ్రాహ్మణ సోదరులకు విద్య ఉద్యోగ రాజకీయాలలో సరైన అవకాశాలు కల్పించాల్సిందిగా కోరుకుంటూ జయశంకర్ జయంతి మరియు వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా నిర్వహించాలని, ప్రొఫెసర్ జయశంకర్ కి ఈ రాష్ట్రంలో సరైన గౌరవం ఇవ్వవలసిందిగా విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సోదరులు విశ్వనాథులు పాపాచారి , కొమరగిరి రామాచారి , కన్నోజు గురు బ్రహ్మాచారి ,

అన్నదేవర వీరభద్ర చారి గారు, కె.వి చారి గారు, బాణాల వీర బ్రహ్మాచారి , ఎం మోహనా చారి డి ఏన్ బి ఛానల్ నాగార్జునపు బ్రహ్మం, అనసూరి చంద్రశేఖర్ , మరియు తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డుపై నీళ్లు నిలిచిన పట్టించుకోని అధికారులు

పిఎసిఎస్ కు వెళ్లాలంటే నరకం అనుభవించాల్సిందే
రోడ్డుపై నీళ్లు నిలవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు
అధికారులు చొరవ తీసుకొని నీళ్లు నిలవకుండా చూడాలంటున్న రైతులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయానికి వెళ్లే రహదారిపై నీళ్లు నిలవడంతో రైతులు, పిఎసిఎస్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై నీళ్లు నిలిచిన పట్టించుకున్న పాపాన అధికారులు లేరని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రైతులు, పి ఎ సి ఎస్ సిబ్బంది పిఎసిఎస్ కార్యాలయానికి వెళ్లాలంటే నరకం అనుభవిస్తున్నామని ఆవేదనను వ్యక్తలు చేస్తున్నారు. రోడ్డుపై నీళ్లు నిలవడంతో పిఎసిఎస్ చైర్మన్ కూడా రహదారి పై నిలిచిన నీటిలో నుండి వెళ్లాల్సి వస్తుంది. వెంటనే అధికారులు చొరవ తీసుకొని పిఎసిఎస్ కార్యాలయానికి వెళ్లే రహదారిపై నీళ్లు నిలవకుండా చూడాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం.

## గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర విజేత నల్లబెల్లి

గ్రామాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని గ్రహించి పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్%ు%కాంగ్రెస్ పార్టీల నాయకులు 40మంది బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు ,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు , పెరుమాండ్ల కోటి ,వల్లే పార్వతలు,మండల కార్యదర్శి మర్రి నాగరాజు , సీనియర్ నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి , యువమోర్చ నాయకులు తిమ్మాపురం శివ , దికొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం

**షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ**
**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేత**
**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాతో కలిసి 572 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ఇంద్రపూర్ లోని నగర యాదవ సంఘంలో 261 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సభ్యులు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలన కారణంగా తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆక్షేపించారు. రూ. 7.50 లక్షల కోట్ల అప్పులపై తమ ప్రభుత్వం ప్రతి నెల రూ. 6500 వేల కోట్లు వడ్డీ కింద చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంటగ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో మొదటి విడతగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇంటి స్థలాలు కలిగిన పేద కుటుంబాల వారు ముందుకు వస్తే, అర్హత కలిగిన వారందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు. ఇల్లు మంజూరు కోసం ప్రజలు ఎవరు కూడా దళారులను ఆశ్రయించవద్దని, ఎవ్వరికీ నయా పైసా ఇవ్వకూడదని సూచించారు. పార్టీలకు అతీతంగా, పూర్తి పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ప్రస్తుతం మంజూరీ పత్రాలు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వ తోడ్పాటుతో త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని హితవు పలికారు. కాగా, నగరంలో సొంత స్థలాలు లేని నిరుపేదల కోసం ప్రభుత్వ పరంగా అన్ని వసతులతో కూడిన ఇందిరమ్మ కాలనీలు నిర్మించేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశ వేణు, రాష్ట్ర సహకార యునియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ చైర్మన్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# బెల్లంపల్లిలో పీజీ చదివే అద్భుత అవకాశం

- స్థానిక ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కోర్సులు
- ఎం.కామ్, ఎంఏ ఇంగ్లీష్,
ఎంఏ పొలిటికల్ సైన్స్ లో చేరేందుకు అవకాశం
- సిపి గెట్ కు దరఖాస్తు చేసుకోవడం
ద్వారా ఆన్లైన్ లో సీటు కేటాయింపు
- జూలై 17వ తేదీ వరకు గడువు: ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




అక్షర విజేత బెల్లంపల్లి

బెల్లంపల్లి పట్టణం పరిసర మండలాల డిగ్రీ పట్టభద్రుల 'పీజీ చదవాలి' అనే కలను సాకారం చేస్తూ స్థానికంగానే రెగ్యులర్ పీజీ చేసే అద్భుత అవకాశం ఈ ప్రాంతానికి దక్కింది. ఉన్నత విద్య అయిన పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) లోని ఎం.కామ్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సులను కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గత విద్యా సంవత్సరం 2024-25 నుంచి అందిస్తున్నారు. ఈ మేరకు ఇక్కడ పీజీ మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు 2025-26 ఈ కళాశాలలో పీజీ చదివేందుకు గాను దరఖాస్తు చేసుకునే సమయం వచ్చింది.

### సిపి గెట్ ద్వారా ఆన్లైన్లో సీటు కేటాయింపు

ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి గాను పీజీ కోర్సులలో ప్రవేశాలు కల్పించేందుకు గాను కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్-2025ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 18వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు 500 రూపాయల అపరాధ రుసుముతో జూలై 24వ తేదీ వరకు 2000 రూపాయల అపరాధ రుసుముతో జులై 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది ఆయా సబ్జెక్టుల వారిగా ఆగస్టు మొదటి వారంలో ప్రవేశ పరీక్షలు ఉంటాయి. అందులో కనబరిచిన ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయిస్తారు.

ఈ ప్రాంతం వారికి ఇక్కడే పీజీ చదువు

ఒకప్పుడు బెల్లంపల్లి పరిసర ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేసిన వారు పీజీ చదవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి ఉండేది. వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లాంటి చోట్లకు వెళ్లి వ్యయ ప్రయాసలు పడేవారు. కానీ ఇప్పుడు కొంతమేరకు ఆ బాధలు తప్పాయి. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ చేసే అవకాశం కూడా గతేడాది నుంచి ప్రారంభం అయింది. బెల్లంపల్లి పట్టణం నుంచి నెన్నెలకు వెళ్లే మార్గంలో తాళ్లగురిజాలకు ముందుగా వచ్చే రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న ఈ కళాశాలలో అనేక డిగ్రీ కోర్సులతో పాటు మూడు పీజీ కోర్సులు కూడా అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయ రెగ్యులర్ పీజీ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్కాలర్షిప్లతో పాటు ఉచిత విద్యను అందిపుచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు తన ఫోన్ నెంబర్ 9959269975లో సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు, మడమ తిప్పదు పేదల పక్షపాతి

**. . . ప్రభుత్వ సలహాదారులు**
**షబ్బీర్ అలీ, అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇల్లు లేని పేదలకు ఇంద్రమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలోని నాగారం ఇంద్రపురి లోని యాదవ సంఘం ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుషబ్బీర్ అలీ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ధర్మపురి కాలనీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నామని, కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదని ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని, ఇప్పటివరకు మంజూరైన వారికి ఇంద్రమ్మ మంజూరు పత్రాలు అందిస్తూ వారి ఇంటి పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయని, అందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి 13 వందల మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, త్వరలో ఇంకా 2200 లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ తో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నామని అన్నారు. అట్లాగే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నామని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ , సిఎంఆర్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నామని, పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు తహర్ బిన్ హందన్, అనిల్, మోహన్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో అవసరం

## పోలీస్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ వెల్లడి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

పోలీసుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. నిజామాబాదు పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పోలీస్ మైదానంలో అన్ని విభాగాలైన నిజామాబాద్ సబ్ డివిజన్, ఆర్మూర్ సబ్ డివిజన్, బోధన్ సబ్ డివిజన్, ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం, అలైడ్ బ్రాంచులు, హెూమ్ గార్డ్స్ విభాగం మొదలగు విభాగాల మధ్య పోలీస్ క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ప్రజా రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ ఎంతో ఒత్తిడికి గురవుతు, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. పోలీసు సిబ్బంది నిత్యం ఒత్తిడిలో ఉంటూ విధులు నిర్వహిస్తూ ఉంటారని, వారికి క్రీడలు ఎంతో మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని, స్పోర్ట్స్ లో పాల్గొని రిఫ్రెష్ అయిన పోలీసులు తిరిగి మరింత ఉత్సాహంతో విధుల్లో బాధ్యతలు నిర్వహించాలని అన్నారు. సమయం దొరికినప్పుడు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పోలీసులు ఉద్యోగ వృత్తిలో ఎంతో బిజీగా గడుపుతామని, క్రీడలు జీవితంలో మానసిక ఒత్తిడిలను తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో చాలా బాగా రాణిస్తున్నారని, క్రీడాకారులు అందరిలో స్కిల్స్ టాలెంట్ బాగా ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ముందు ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్ కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ క్రికెట్ మ్యాచ్ రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు అయిన పోలీస్ సిబ్బంది చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి , అదనపు పోలీస్ కమీషనర్ (ఎఆర్ ) రామ్చందర్ రావ్, నిజామాబాదు ఎసిపి రాజా వెంకట్ రెడ్డి , బోధన్ ఎసిపి పి.శ్రీనివాస్ , ఆర్మూర్ ఎసిపి జె. వెంకటేశ్వర్ రెడ్డి , సిఐలు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..!



**అక్షర విజేత, దామెర/ హనుమకొండ**

హనుమకొండ జిల్లా దామెర మండలం లాదెళ్ల గ్రామానికి చెందిన గొడిశాల సాంబరాజు తండ్రిగారు గొడిశాల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం మరణించిన కుటుంబ సభ్యులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,మాందాటి శ్రీకాంత్, డెంగు నవీన్,బూత్ అధ్యక్షులు అన్నబోయిన రోహిత్, జక్కుల శ్రీకాంత్,దేవేందర్ ,నానబోయిన శ్రీనివాస్,బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఘనంగా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఘనంగా జరిగింది. ఆదివారం నిజామాబాదు నగరంలోని బస్వా గార్డెన్ లో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ తొ పాటు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, తాహెర్ బిన్ హందాన్, కేశ వేణు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపి హిందుత్వ కార్పొరేటు అనుకూలం.!

## అమెరికా యుధోన్మాద చర్యలను ఖండించాలి! ఇరాన్ పైన ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు ఆపాలి సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం వనపర్తి ,పెబ్బేరు ,కొత్తకోట మండలాల సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని సిపిఎం 24 వ, అఖిల భారత రాజకీయ తీర్మానాన్ని పార్టీ సభ్యులకు వివరించారు. వారు క్లాస్ బోధిస్తూ ప్రపంచ యుద్ధ ఉన్మాది అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, అమెరికా సహకారంతో గాజాపై, ఇజ్రాయిల్ దాడులకు మద్దతు ఇచ్చి లక్షలాదిమంది మరణాలకు కారణమైందని, రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్ కు ఆయుధాలు అమెరికా సరఫరా చేసిందని అమెరికా యుధోన్మాద చర్యలను ఖండించాలని, ఇరాన్ పైన ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు ఆపాలని రష్యా తో ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన హిందుత్వ కార్పొరేటు అనుకూల విధానాలకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు మధ్య విభేదాలు పెరిగాయని, హిందుత్వ ఎజెండా బలవంతంగా అమలు చేయడం విపక్షాలను ప్రజాస్వామ్యాన్ని అనిచి వేయడానికి చేస్తున్న అధికార దుర్వినియోగం వంటి వాటిని పరిశీలిస్తే నియో ఫాసిస్టు లక్షణాలను చూపిస్తుందని విమర్శించారు .మే 2024 లోక్సభ ఎన్నికల్లో బిజెపికి ఎదురు దెబ్బ తగిలిందని 400 ఎంపీ సీట్లు సాధిస్తామని చతికిలబడి చావు తప్పి కన్నులొట్టబోయి 240 సీట్లకు పరిమితమైందని, తెలుగుదేశం, జే. డి యు మద్దతుపై ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని ఎన్ డి ఏ ప్రభుత్వం మతఉన్మాద చర్యలను దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని కార్పొరేట్ అనుకూల విధానాలనుఅనుసరిస్తుందని అన్నారు. ఒక్క శాతం ధనవంతుల దగ్గర దేశ సంపదలో 40% ఉందని , ఐదు మంది భారతదేశ శతకోటీశ్వర్లు ఆదాని అంబానీ టాటా బిర్లా తదితరుల దగ్గర దేశ సంపదలు 20 శాతం సంపద పోగు పడిందని పేదలు దాదాపు 20 కోట్ల మంది ఒక పూట తిండి దొరకక అవస్థలు పడుతున్నారని ఆర్థిక అసమానతలు దేశంలో పెరిగిపోయాయి అని వివరించారు. యాభై శాతం ప్రజల దగ్గర మూడు శాతం సంపద మాత్రమే ఉన్నదని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల్లో భాగంగా కార్మికులకు 130 ఏండ్ల నాడు పోరాడి సాధించుకున్న హక్కులన్నింటిని రద్దుచేసి 4 లేబర్ కోడులుగా తెచ్చారని, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు లేకుండా ఉండేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధమైందని ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేస్తున్నారని సిపిఎం పార్టీ ఈ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.ప్రతి పార్టీ సభ్యుడు సొంత లాభం కన్నా పార్టీ ప్రయోజనాన్ని, ప్రజల ప్రయోజనాలకు కట్టుబడి పని చేయాలన్నారు .పార్టీ రాజకీయ విధానంపై దృఢమైన విశ్వాసంతో పని చేయాలని వివరించారు. దోపిడీ లేని రాజ్యం సోషలిజం సాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధలు కావాలని అన్నారు. ఈ క్లాసులో సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ .లక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు డి. కురుమయ్య, గట్టయ్య,ఎ. రమేష్ ,బీసన్న ,ఉమా, సాయి లీల, కవిత, శ్యామల, రత్నయ్య, మన్యం, దేవన్న , జి. బాలస్వామి, మహేష్ పాల్గొన్నారు.

# గణప సముద్రం చెరువు కట్టపై శిలాఫలకం కూల్చివేత



**అక్షర విజేత, గణపురం:**

గణపురంమండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువు కట్ట పై గలదక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈనెల 5 న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు చేతులమీదుగా ఘనప సముద్రం చెరువును అభివృద్ధి చేసేందుకు బోటింగ్, కాటేజీలు తదితర అభివృద్ధి పనులు చేసేందుకు సరస్సు సుందరీకరణ కోసం పర్యటకశాఖ ఆధ్వర్యంలో సాస్కి పథకంలో భాగంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. కేవలం 15 రోజులలోనే శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై సంబంధిత పర్యటశాఖ అధికారులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై రేఖ అశోక్ ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు.మండల కేంద్రంలోని మోరంచ పల్లె, గణపురం లోని శిలాఫలకాల ధ్వంసం పై జరిగిన సంఘటన పట్ల కాంగ్రెస్ నాయకులు సీరియస్ గా తీసుకున్నారు. మరల ఈ సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు. శిలాఫలకం ధ్వంసం విషయమై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీతో మాట్లాడినట్లు సమాచారం.

# అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
## ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి
## ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి





**అక్షర విజేత ఖమ్మం:**

అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం - మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం - సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు కోటీ 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# అంబేద్కర్ విగ్రహాన్ని విరగగొట్టిన దుండగులను శిక్షించాలి

-సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డిమాండ్



అక్షర విజేత వైరా:-

వైరా మండల పరిధిలో గల సిరిపురం (కనిగిరి) గ్రామంలో అంబేద్కర్ విగ్రహంకు గల ముక్కు, చేతివేళ్లు భాగాలను గుర్తుతెలియని దుండగులు విరగగొట్టారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం సిరిపురం గ్రామ కార్యదర్శి నల్లమల కోటేశ్వరరావు సిరిపురం లో గల అంబేద్కర్ విగ్రహాన్ని, ఇరగకొట్టిన భాగాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు విరగొట్టడం హేయ మైనా చర్యని ఇలాంటి చర్యలను సమాజంలో గల ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహభాగాలను విరగగొట్టిన దుండగులు ఎంతటి వారైనా వెంటనే పట్టుకొని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఇలాంటి దుండగులచర్యల వలన గ్రామాల్లో శాంతిభద్ర తల సమస్యలు ఉత్పన్నమవుతాయని పోలీస్ శాఖ వెంటనే దుండగులను పట్టుకొని శిక్షించాలని తద్వారా శాంతిభద్రతల సమస్య రాకుండా చూడాలని కోరారు. మండలంలో ఎలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీస్ శాఖ వారు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్ణ కంటి రామారావు, పూర్ణ కంటి నాగేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ నాయకులు ఓర్స్ శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ షేక్ లతీఫ్, అడ్వకేట్ గుడిసె అనిల్ కుమార్, తడికమళ్ళ లక్ష్మయ్య, షేక్ భాషా మియా తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కలెక్టర్‌ని కలిసిన గ్రామస్తులు

### గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు



చిన్నంబావి, అక్షర విజేత.

చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎంపిక అసలైన లబ్ధిదారులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎంపిక చేస్తున్నారని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ని కలిసి దగడపల్లి గ్రామస్తులు రాజకీయాలకు తావు లేకుండా నిజమైన అర్హులైన పేద ప్రజలకు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని కలెక్టర్ కి దగడపల్లి గ్రామం తరపున వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ ఎవరైతే నిజమైన లబ్ధిదారులు ఉన్నారో ఇప్పుడు లిస్ట్ అవుట్ చేసిన దానిని రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఖచ్చితంగా వాళ్లకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దగడపల్లి గ్రామస్తులు పి,కురుమయ్య, శాంతమ్మ, రాణి, కృష్ణయ్య, ధర్మేందర్, బొల్లి కురుమయ్య, ఈశ్వర్, సుధాకర్ ,విష్ణు, ఆనంద్, మద్దిలేటి, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయి

అక్షర విజేత, మోర్తాడ్ :

పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థ వంతంగా అమలవుతున్నాయని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోర్తాడ్ ప్రజా నిలయంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కొరకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని గ్రామ గ్రామాన పేద ప్రజల ఇండ్లలో ఇందిరమ్మ ఇండ్ల పండుగ జరుపుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో అతి తక్కువ రేటుకి ఇసుకను అందుబాటులో ఉంచామని అన్నారు . ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నేరుగా మండల రెవెన్యూ అధికారిని సంప్రదించి ఉచిత వేబిల్స్ తీసుకోవాలని ప్రతీ మంగళవారం ప్రభుత్వ ఇసుక పాయింట్ వద్ద లబ్ధిదారులు కేవలం ట్రాక్టర్ కిరాయి లేబర్ కిరాయి మాత్రమే పెట్టుకుని ఇసుకను తరలించుకోవాలని అన్నారు ఇసుక విషయంలో ప్రజలను ఎవరూ ఇబ్బంది పెట్టవద్దని అక్రమంగా అధిక ధరకు అమ్మితే ట్రాక్టర్ లను అధికారులు సీజ్ చేస్తారని అన్నారు

గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందిస్తూ పేద ప్రజల ఇంట్లో వెలుగులు నింపుతుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ తో పాటు సీఎంఆర్ ఎఫ్ అర్హులైన ప్రజలందరికీ అతి త్వరగా అందుతున్నాయని అన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని పేద ప్రజలు గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సంప్రదించాలని వారు అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తారని తెలిపారు. కేవలం వారం రోజుల్లోనే ఖరీఫ్ సీజన్ రైతు భరోసా పెట్టుబడి సాయం ప్రతి




రైతు ఖాతాలో పడిందని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో దాన్యం ఆఖరి గింజ వరకు ప్రభుత్వం కోనుగోలు చేసింది ధాన్యం తాలూకు డబ్బులు 5 నుండి వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోనె జమ అయ్యాయి.బోనస్ డబ్బులు త్వరలోనే అందుతాయన్నారు. ప్రతీ రోజూ పేదవారి ఇంట్లో పండగా ఉండాలని ప్రతి బిడ్డా సన్నబియ్యం తినాలని ముఖ్యమంత్రి ఆలోచించి రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అధ్యక్షులు కిసాన్ కాంగ్రెస్ సేవాదళ్ ఎన్ఎస్ యుఐ, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఇంకా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం కలిగిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్న వారు ఎంతటివారైనా జైలుకు వెళ్లడం తప్పదని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు అధికారులు, రాజకీయ నేతలతో కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా అందరిలో ఆసక్తి నెలకొన్న స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదని స్పష్టం చేయలేదని, త్వరలో మంత్రివర్గంలో అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకోవడంజరుగతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోట్ల ప్రజాధనం నీళ్లలా ఖర్చుచేశారని, ఎలాంటి తనిఖీలు లేక నాసిరకంగా పనులు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల విషయంలో కీలకమైన బనకచర్ల విషయంలో వెనక్కి తగ్గేదిలేదన్నారు. ముఖ్యంగా ప్రముఖ రాజకీయనాయకలు, పారిశ్రామిక వేత్తలు, జడ్జీలు, సినీతారలతోపాటు బడానాయకుల ఫోన్లు టాప్ చేసిన నీచమైన చరిత్ర భిఆర్ ఎస్ పార్టీదేనని ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్నిసిట్ ట్యాప్ చేసిన 650 మంది పేర్లు బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ట్యాప్ అయన వారు అంతా స్వచ్ఛందంగా విచారకు హాజరు కావాలని అన్నారు. కెటిఆర్, కెసిఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు బావిస్తున్నామని ఆయన స్పష్టంగా తెలిపారు. చరిత్రలోనే అతి పెద్ద నేరంగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు, అందులో పాల్పంచుకున్న ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ స్పష్టం



చేశారు.

### సిట్ విచారణపై నమ్మకం లేదన్న బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

. . . ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

ఫోన్ ట్యాపింగ్ సంఘటనలో సిట్ విచారణపై ఏలాంటి నమ్మకం లేదన్న బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. సిట్ విచారణపై నమ్మకం లేదన్న బండిసంజయ్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని అన్నారు. కేంద్ర హెూంశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అర్ధరహితమని అన్నారు. సిట్ పై అభ్యంతరాలు ఉంటేముందుగా సహకరించాలని కోరారు.

# కార్మికవర్గ ఐక్యతా పోరాటమే ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ విధానం

### ఆర్టీసీ పరిరక్షణ,కార్మిక వర్గ హక్కులు సౌకర్యాల కోసం పోరాటాలకు సిద్ధం కండి సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు.




అక్షర విజేత ఖమ్మం:-

ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు వారధిగా పోరాటాల సారథిగా,కార్మిక వర్గ ఐక్యత పోరాటం నినాదమే ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానమని,కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని,ఆర్టీసీ కార్మిక వర్గానికి నష్టం కలిగించే ప్రభుత్వ యాజమాన్య విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడే సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాత్రమేనని భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు)తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు.

ఆదివారం ఖమ్మంలోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఏ హాల్)లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాలుగవ రాష్ట్ర మహాసభల రెండో రోజు పాలడుగు భాస్కర్ ప్రధాన వక్తగా గా పాల్గొన్నారు.ఆర్టీసీలో సుదీర్ఘకాలం సాగిన 55 రోజుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యమానికి సిఐటియు అండగా నిలిచిందన్నారుఆర్టీసీని పరిరక్షించే సాధనం ఐక్యతా పోరాటమే అని ఆ నినాదం మనదే అని ఇప్పుడు అందరి నోటా ఐక్యపోరాటాల వర్ధిల్లాలి అనే నినాదం వస్తుందని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులు అనుభవిస్తున్న కష్టాలు,ఆర్టీసీ ప్రైవేటీకరణ, కాంట్రాక్టీరణ,ఔట్సోర్సింగ్ విధానాలు,ఎలక్ట్రికల్ బస్సులు,పెరిగిన పనిభారాలు అన్నీ కూడా ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల ఫలితమే అన్నారు.కార్మికుల సంక్షేమంగానీ,వేతనాల గురించి గానీ,పని గంటల గురించి గానీ ప్రభుత్వాలు,యాజమాన్యాలు ఆలోచించడం లేదన్నారు.కార్మిక సంఘాలు లేని ప్రపంచం,కార్మిక సంఘాలు లేని భారతదేశం కోసం ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయన్నారు.స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకులనే ఎదిరించి పోరాడిన కార్మిక వర్గం భారతదేశంలో ఉందని ఆస్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికవర్గం చేస్తున్న సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మిక వర్గం సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్వీ రమ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళల సౌకర్యాల గురించి మహిళా హక్కుల గురించి చర్చించాలని శ్రామిక మహిళలకు అండగా నిలవాలని మహిళలు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు రెండు రోజులపాటు జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలో ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శి అర్ముగనాయర్ ఆంధ్రప్రదేశ్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోశాధికారి దివాకర్ సౌహార్ధ సందేశం ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులపై పెంచిన పనిభారాలు తగ్గించాలని,రిటైర్ అయిన కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని,మహిళా ఉద్యోగులకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని,మహాలక్ష్మి స్కీం నేపథ్యంలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని,ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానాలకు స్వస్తిపలికి రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,ప్రయాణికుల రద్దీ కనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని,రిటైర్డ్ ఉద్యోగులకు ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ప్రయాణించే విధంగా సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి బస్సు పాసులు మంజూరు చేయాలని, తదితర 12 తీర్మానాలను మహాసభలో చర్చించి పలు సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించారు.

నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికతో ముగిసిన ఈ మహాసభలో రాష్ట్రంలోని వివిధ డిపోలకు చెందిన 183 మంది ప్రతినిధులు హాజరై కార్యదర్శి నివేదిక తీర్మానాలపై విస్తృతంగా చర్చల్లో పాల్గొన్నారు.భవిష్యత్తు పోరాటాలకు సంబంధించి పలు తీర్మానాలను ఆమోదించారు.మహాసభల జయప్రదం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ఆహ్వాన సంఘం తరపున కళ్యాణ వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.మహాసభల్లో తమ గళం ద్వారా పాటలతో అలరించిన ప్రజానాట్యమండలి సదానందం బృందానికి ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకత్వానికి ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,ఆర్టీసీ శ్రామిక మహిళ కమిటీ రాష్ట్ర నాయకులు జిల్లా పద్మావతి,ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,గుగ్గిళ్ళ రోశయ్య, పగిళ్లపల్లి నరసింహారావు,గడ్డం వెంకటయ్యవీ.రమేష్, బుగ్గవీటి లింగమూర్తి,భాగ్యలక్ష్మి,మల్లికాంబ,పద్మ, విజయలక్ష్మి,సరితసీతారామారావు తదితరులు పాల్గొన్నారు.



# యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదు

## గొర్రెల పెంపకం దారుల సమావేశంలో యాదవ సంఘనాయకుల డిమాండ్

అక్షర విజేత ఖమ్మం:-

ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు యాదవులు కీలక పాత్ర వహించారని, ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు గా రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కలిగించకుండా మొండి చేయి చూపించిందని, భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలోగాని, జిల్లా రాష్ట్రస్థాయి నామినేటె పదవులలోగాని యాదవులను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం తప్పదని అఖిల భారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నాడు ఖమ్మం బైపాస్ రోడ్ లోని స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా 1992- 93 లో గొర్రెల సంఘాలను ఏర్పాటు చేసింది, యాదవులకు గొర్రెల మేకల పెంపకం దారుల ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, ఫెడరేషన్ కు నిధులు సమకూర్చింది తద్వారా ఎన్సిడిసి స్కీమును, తదితర స్కీములను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గతంలో యాదవులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, మళ్లీ ఇప్పుడు ఏర్పాటైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాదవులను తప్పక



గుర్తిస్తుందని, యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సభాముఖంగా కోరారు. జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కురుమ సంఘంఅధ్యక్షులు చిన్నం మల్లేష్, ప్రధాన కార్యదర్శి పగడాల మధు, జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు అల్లిక అంజయ్య యాదవ్, మేకల నాగేశ్వరరావు లతో పాటు సమావేశమంతా దాదాపు 30 సంవత్సరాలు పైబడి జిల్లా గొర్రెల సంఘాలను యాదవులను అభివృద్ధి పరుస్తూ చైతన్యం కలిగించిన మల్లిబాబు యాదవ్ కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి కల్పించాలని ఏకవాక్య తీర్మానంతో డిమాండ్ చేశారు. యాదవులే రాజకీయ నిర్ణేతలుగా ఉండాలని, యాదవులు కురుమలు రాజకీయాలు వర్గాలు కతీతంగా ఏకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, గతంలో డిసిసిబి చైర్మన్ లాంటి పదవులు వచ్చాయంటే మనందరి ఐక్యత వలన సాధ్యపడిందని, ఇప్పుడు కూడా గొర్రెల సంఘాల హక్కుల కొరకు రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వక్తలు పిలుపునిచ్చారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, కార్పొరేషన్ పరిధిలోని యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, ఎన్సీడీసీ ఎస్ ఆర్ డి పి స్కీమును పునరుద్ధరించాలని, గొర్రెల మార్కెట్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలమును అభివృద్ధి పరచాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శిగా మేకల నాగేశ్వరరావు, మండలాల అధ్యక్షులు గా నేలకొండపల్లి - మల్లెబోయిన ఉపేందర్, రఘునాథపాలెం- మంద నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం- మేకల సైదులు, ఖమ్మం రూరల్ -మెండె వెంకటేష్, గోపరాజు యాదవ్, వర్దబోయిన నరసింహారావు- ఏన్కూరు, మద్దిబోయిన పంపాద్రి - తల్లాడ, ఎనుముల రాము - కల్లూరు, పదిమల నరేష్- కొణిజర్ల, జెట్టి రామారావు - వేంసూరు, కర్రి కుటుంబరావు- పెనుబల్లి అదేవిధంగా తదితర మండలాలకు అధ్యక్ష నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు, చంద్రకాని గట్టయ్య, తెల్లబోయిన రమణ, గూదే భద్రయ్య, మల్లె పోయిన శ్రీనివాస్,తుప్పాతి. రవికుమార్, , ఎనుముల రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, నూకల సైదులు,

మొ రిమేకల కోటయ్య, సత్తి వెంకన్న,బట్ట కోటేశ్వరరావు, జోనబోయిన పాపయ్య, మారుతి ఎట్టయ్య, బండారు రాములు మరియు తదితర గొర్రెల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు కలిగిన మేలు మరి ఏ ఇతర పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరగలేదని మంచాల మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి పాలనలో గరిబ్ హటావో నినాదంతో ప్రతి పెద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీది అదేదారిలో మళ్ళీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరరెడ్డి పాలనలో ఎఒక్క పెదవాడుపూరీ గుడిసెలో ఉండవద్దు అనిఅర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది అనాడు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, పెదప్రజల కోసం ఇంక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రేవేశ పెట్టీ పెదప్రజలను అదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. పదేండ్ల పాలనంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో ప్రవేశ పెట్టిన పథకాలే కాపి కొట్టి సంక్షేమ పథకాలు అమలుచేశారు. తప్పపదేండ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు, ఇండ్లుకాని మంజూరు చేయలేదు అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అర్హులైన ప్రతి



కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ప్రతి ఇంటికి 200 వందల యూనిట్లవరకు ఉచిత విద్యుత్, వంటగ్యాస్ పై 500వందల రూపాయల సబ్సిడీ, పేద ప్రజల కోసం రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, వరిపంటకు మద్దతుధర క్వింటాలుకు 500 రూపాయల బొనస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు పెద ప్రజల కోసం కొత్త రేషన్ కార్డులు మంజూరు. పెద ప్రజలకోసం వైద్యం ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మిపథకం కొత్తగా ఉద్యోగ అవకాశాలు ప్రజలను ఆదుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇంక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు "ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం" కాంగ్రెస్ పార్టీ పాలన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పాలన అన్నట్టుగా పాలన సాగిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయి అన్నారు.

# ఖమ్మం 3 టౌన్ నగరంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలి

౨-సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు.



అక్షర విజేత ఖమ్మం:-

ఖమ్మం 3 టౌన్ నగరం లో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్,యర్రా శ్రీనివాసరావు లు అన్నారు. ఈరోజు స్థానిక చౌడపు వెంకటేశ్వర్లు సరస్వతి ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ ఖమ్మం 3 టౌన్ కమిటీ సమావేశం సిపిఎం ఖమ్మం కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్,యర్రా శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఖమ్మం త్రీ టౌన్ లో ప్రధానంగా ఉన్న స్లమ్ ఏరియాలలో సిసి రోడ్లు సైడ్ కాలవలు నిర్మించాలని గత సంవత్సరం కురిసిన వర్షాలకు చాలా మట్టుకు రోడ్లు సైడ్ కాలవలు దెబ్బతిన్నాయి. కావున వాటికి వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ఖమ్మం పొట్టి శ్రీరాములు రోడ్లు ఇరుకుగా ఉండటం వలన రెండు వైపులా వచ్చే వాహనాలు వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది ట్రాఫిక్ లో ఇరుక్కుని పోవాల్సి వస్తుంది కావున వెంటనే పొట్టి శ్రీరాములు రోడ్డును వెడల్పు చేయాలని వారు అన్నారు. ఈనెల 28 ,29 తారీకు లలో సిపిఎం ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు జరగబోతున్నాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతులను పార్టీ సభ్యులందరూ కూడా హాజరై జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, షేక్ సైదులు, మద్ది సత్యం, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, షేక్ బాబు, పోతురాజు జార్జి, సారంగి పాపారావు, షేక్ మస్తాన్, యర్రా మల్లికార్జున్, బండారు సునీత, చీకటిమల్ల శ్రీనివాసరావు, వేల్పుల నాగేశ్వర రావు, పాశం సత్యనారాయణ, గబ్బేటి పుల్లయ్య,యర్రా. నగేష్, ఆవుల శ్రీను, మీనాల మల్లికార్జున్, పెద్దప్రోలు రామకృష్ణ, మద్దెల పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.


# అబద్ధాల ముఖ్యమంత్రి

పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలి : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జిన్నారంలో మహాధర్నా

అక్షర విజేత, హైదరాబాద్:

అబద్ధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్ రెడ్డి అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలంటూ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిన్నారం మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు. ధర్నాలో హరీశ్‌రావ్‌తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..పటాన్‌చెరు నియోజ కవర్గ పరిధిలోని నాలుగు మండలాల రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల రైతాంగానికి రైతు భరోసా కోత ఎదురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 22 వేల మంది ఔటర్ రింగ్ రోడ్ రైతాంగానికి భరోసాగా భారీ స్థాయిలో వంటావార్పు కార్యక్రమాలతో పోరాటం

చేస్తామన్నారు. రైతు భరోసా అందకుంటే త్వరలో కలెక్టరేట్‌ను ముట్టడిద్దామంటూ రైతాంగానికి పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు అరచేతిలో వైకుంఠం చందంగా మారిందన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిందన్నారు. లక్ష మందికి పింఛన్లు కోత పెట్టిందన్నారు. రైతుబంధు నేడు నాట్లకు కాదు ఓట్లకు అన్న



చందంగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో కేడీల, బేడీల రాజ్యంగా మారిందని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో జరిగిన మంచి పని ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. నేను పొడవు ఉన్నా, నాకు జ్వరం వచ్చినా సీఎంకు ఏడుపేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు దుర్మార్గమైందని, నాన్ బెయిలబుల్ కేసులు హేయనీయమని హరీశ్‌రావు అన్నారు. ఈ మహాధర్నాలో డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, మఠం బిక్షపతి, నాయకులు కొలను బాల్‌రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, జిన్నారం వెంకటేశంగౌడ్, రాజేష్‌గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మెన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు జమ చేయాలి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, జిన్నారం, పటాన్‌చెరు, అమీన్పూర్ మండలాల్లో సుమారు 42,302 ఎకరాల భూమికి సంబంధించి 27,120 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. రైతు భరోసా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు.

రప్పా.. రప్పా..3.0.. ప్లకార్డులు

ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్న ఈ మహాధర్నాలో "రప్పా.. రప్పా.." అనే నినాదంతో ప్లకార్డులు వెలిశాయి.. ఈ పదంతో ఏపీలో దుమారం రేగుతుండగా.. అది తెలంగాణకు పాకడం, హరీశ్ పాల్గొన్న ధర్నాలో చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.







# కొంటెచూపుల.. మీనాక్షి

## గ్లామర్ డోస్ పెంచేసి అరాచకం

## తెలుగు, తమిళంలోనూ ఆఫర్లు

సంక్రాంతికి వస్తున్నాం అంటూ.. సూపర్ హిట్ అందుకున్న మీనాక్షి గ్లామర్ డోస్ పెంచేసింది. గతేడాది కూడా లక్కీ భాస్కర్ సినిమాతో భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. నటనకు ప్రాధాన్యం ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు తన సినిమాల ఎంపిక విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద హిట్టవ్వడం ఖాయమని టాక్. తెలుగుతో పాటు తమిళంలోనూ ఈ ముద్దుగుమ్మకు వరుస ఆఫర్స్ వస్తున్నాయి. మరో వైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు నెట్టింట గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానులకు షాకిస్తుంది. ఇటీవల వైట్ డ్రెస్, గ్లామర్ లుక్స్ తో నెట్టింట అరాచకం సృష్టించిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన అందమైన ఫొటోస్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం నాగచైతన్యకు జోడిగా ఓ సినిమాలో నటిస్తుంది మీనాక్షి. భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే నవీన్ పొలిశెట్టి సరసన అనగనగ ఒక రాజు చిత్రంలోనూ ఈ అమ్మడు నటిస్తుంది. ఈ మూవీ ఈ ఏడాదిలో ఆడియన్స్ ముందుకు రానున్నట్లు సమాచారం. ఈ ఏడాదిలో రెండు సినిమాలు.. వచ్చే సంవత్సరంలో మరిన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ రెండేళ్లు వరుసగా హిట్స్ అందుకోవాలని చూస్తోంది మీనాక్షి. అటు తమిళంలోనూ ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం.





# వీరమల్లు వచ్చేస్తుండు

## కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్ చేసిన మేకర్స్

ఐదేండ్లుగా వాయిదాల మీద వాయిదా పడుతూ వచ్చిన పవన్ కల్యాణ్ హరిహరిహర వీరమల్లు సినిమా విషయంలో మరొక అప్డేట్ వచ్చింది. గడిచిన నెల రోజులు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల సమస్యలు, థియేటర్ల బంద్ అంటూ టాలీవుడ్‌లో నానా హైరానా జరగడం, ఏపీ డిప్యూటీ సీఎం, సంబంధిత మంత్రి రంగంలోకి దిగడంతో ఆ సమస్య కొలిక్కి వచ్చింది. సినిమా టికెట్లు అప్పై.. గత వారమే విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం గ్రాఫిక్స్, తదితర అనివార్య కారణాల వల్ల చివరి నిమిషంలో సినిమా రిలీజ్ మరో మారు వాయిదా పడడం చకచకా జరిగిపోయాయి. అయితే సినిమా వాయిదా పడ్డాక తిరిగి ఎప్పుడు రిలీజ్ అనే విషయంలో క్లారిటీ లేక పోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశలో మునిగిపోయారు. ఈ క్రమంలో తాజాగా హరిహరిహర వీరమల్లు సినిమా విషయంలో కీలక అప్డేట్ వచ్చింది. సినిమాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు చివరి దశకు చేరుకోవడంతో పాటు అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ ప్లాట్ ఫాంతో చర్చల అనంతరం సినిమా విడుదల విషయంలో క్లారిటీ వచ్చినట్లు సమాచారం. అన్ని సమస్యలు ఓ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో జూలై 25 న ప్రపంచ వ్యాప్తంగా మూవీని థియేటర్లలోకి తీసుకు రానున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అంతేగాక సినిమా విడుదలకు నెలకు ముందే మరో వారం పది రోజుల్లో ట్రైలర్ సైతం రిలీజ్ చేసే ప్లాన్‌లో చిత్ర బృందం ఉంది.. పవన్ కల్యాణ్ తో సంప్రదించి అధికారికంగా విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించనుంది.

# స్టార్ హీరోల సినిమా షూటింగ్ లేట్

## రిలీజ్ డేట్స్‌లోనూ తికమక

స్టార్ హీరోస్ న్యూ ప్రాజెక్ట్స్ విషయంలో ఒకటి అనుకుంటే మరోటి అవుతోంది. అనుకున్న టైమ్ కు కమిటైన ప్రాజెక్టులు సెట్స్ పైకి వెళ్లడం లేదు. మధ్యలో వచ్చిన న్యూ కమిట్మెంట్స్, ఇతర కారణాలతో పట్టాలెక్కేందుకు టైం తీసుకుంటున్నాయి. సందీప్ రెడ్డి వంగా.. ప్రభాస్ కాంబోలో రావాల్సిన స్పిరిట్ ఏడాది నుండి లేట్ అవుతోంది. షూటింగ్ స్టార్టైన దాఖలాలు లేవు. రాజాసాబ్ తర్వాత ఫౌజీ ఎంట్రీతో ఇది డిలే అయిందనేది వాస్తవం. ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ కూడా ఇదే ఇష్యూ. వార్–2 షూటింగ్ కారణంగా లేటుగా సెట్‌లోకి అడుగుపెట్టాడు తారక్. దీంతో రిలీజ్ డేట్‌పై ఎఫెక్ట్ పడింది. ఈ రెండిటితో దేవర–2 మరింత వెనక్కు వెళ్ళింది. అల్లు అర్జున్ లీడ్ రోల్ లో త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా రావాల్సి ఉంది. అట్‌ సినిమా కారణంగా త్రివిక్రమ్ సినిమా క్యాన్సిల్ అయింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు కారణంగా ఆయన నటిస్తున్న OG వాయిదా పడుతూనే ఉంది. విజయ్ దేవరకొండ కింగ్డమ్ కూడా ఎప్పుడో ఫినిష్ కావాలి కానీ డిలే అవుతూ వచ్చింది. ఇప్పుడు నాని హై ఆక్షన్ మూవీ ప్యారడైజ్ కూడా ఇదే బాటపడుతోంది. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్యారడైజ్ చేస్తున్నాడు. ఫ్లిప్ వర్క్, ప్రీ ప్రొడక్షన్ వర్క్ డిలేతో మధ్యలో హిట్–3 వచ్చి చేరింది. పోనీ అది ముగిసిన వెంటనే ప్యారడైజ్ స్టార్ట్ చేయాలనుకున్నాడు శ్రీకాంత్. కానీ ఆ షూటింగ్ వాయిదా పడింది. ఇలా ముందుకు అనుకున్న కమిట్మెంట్స్ కారణంగా షూటింగ్స్ డిలే అయ్యాయి కొన్ని అయితే బడ్జెట్ కారణంగా మరికొన్ని వాయిదాలు మీద వాయిదాలు పడుతూ వస్తున్నాయి



# కన్నప్పకు ఊరట

- హైకోర్టులో కొనసాగుతున్న విచారణ
- 27న విడుదలకు మార్గం సుగమం
- అభ్యంతరాలుంటే తర్వాత చర్యలు

మంచు మోహన్ బాబు, విష్ణు నిర్మించి, నటించిన కన్నప్ప చిత్రంలోని సన్నివేశాలు, పాత్రల పేర్లు బ్రాహ్మణ సామాజికవర్గాన్ని కించపరిచేలా ఉన్నాయని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు వెంకట శ్రీధర్ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ నెల 27న చిత్రం విడుదల కానున్నందున ఆ ప్రక్రియను ఆపేయాలని కోరారు. దీనికి అంగీకరించని హైకోర్టు.. ప్రతివాదులైన కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీబీఎఫ్సీ, సీఈవో, సీబీఎఫ్సీ ప్రాంతీయ కార్యాలయ అధికారి, ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, దర్శకుడు ముఖేష్ కుమార్, నటులు మోహన్ బాబు, విష్ణు, బ్రహ్మానందం, పి. వెంకట ప్రభుప్రసాద్, సప్తగిరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 1వ తేదీకి వాయిదా వేసింది. సినిమా విడుదల తర్వాత అభ్యంతరకర విషయాలుంటే తొలగించేలా ఆదేశిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. దీంతో కన్నప్ప విడుదలకు హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లయింది.

# బికినీలో బిల్డప్!

## దోసు పెంచేసిన బాలయ్య భామ

## కుర్రాళ్ల గుండెకు చిల్లు ఖాయం

ప్రగ్యా జైస్వాల్ రోజురోజుకీ గ్లామర్ డోస్ పెంచుతూ సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. హాట్ లుక్స్‌తో యువతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఈ భామకు సోషల్ మీడియాలో ఫాలోయింగ్ భారీగా పెరుగుతోంది. వయసు పెరుగుతున్నా.. చెక్కుచెదరని అందాలతో అందరినీ ఆకట్టుకుంటోంది. కెరీర్ ప్రారంభంలో వరుస హిట్స్ కొట్టిన ప్రగ్యా, తర్వాత సినిమాల్లో వెనుకబడింది. సీరియల్ హీరోల సరసన నటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఐటెం సాంగ్స్, సెకండ్ హీరోయిన్ రోల్స్ చేసినా బ్రేక్ రాలేదు. "అఖండ" సినిమాతో మళ్లీ ఫాంలోకి వచ్చి, ఇప్పుడు "అఖండ 2"లో కూడా నటిస్తోంది. సినిమాలతో బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన గ్లామర్ ఫొటోషూట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. ఇటీవల టాప్‌లెస్ ఫొటోషూట్‌తో తన అందాలను ఘాటుగా ప్రదర్శించి సోషల్ మీడియాలో వేడి పుట్టించింది. ఈ ఫొటోలు వైరల్ అవుతూ, నెటిజన్స్ మధ్య పెద్దగా చర్చకు దారి తీస్తున్నాయి. తాజాగా బికినితో తన గ్లామర్ అందాలను అభిమానులకు కానుకగా ఇచ్చేసింది. ఈ గ్లామర్ ట్రీట్‌తో ప్రగ్యా ఫాలోయింగ్ మరింత పెరుగుతోందని, ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు

# పాల్పడితే ఉపేక్షించేది లేదు

**- నేర ప్రవృత్తిని విడనాడాలి సత్ప్రవర్తన తో మెలగాలి**

**- పిడియాక్ట్ లు, కేసులు నమోదు చేయడం జరుగుతుంది**

**- మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**



**అక్షర విజేత మంగళగిరి:**

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,ఎలాంటి గొడవలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు భూదందాలకు పాల్పడకూడదని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, పాల్పడకూడదని,గ్రామీణ ప్రాంతాలలో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. అలా కాకుండా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్ట్ లు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన రౌడీ షీటర్లను హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, భూ దందాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిర్మానిషంగా అరకులోయ ఘాట్ రోడ్డు..

# వెలవెలబోతున్న కాపి తోటలు

**- వ్యాపారాలులేక లబోది ఇవ్వమంటున్న చిల్లర వ్యాపారులు**





**అక్షర విజేత అరకులోయ.**

ప్రముఖ పర్యట కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ ఘాట్ రోడ్ పర్యాటక వాహనాల రాకపోకలు లేక నిర్మానుషంగా మారి వెలవెలబోతు కనిపిస్తూ ఉంది. వేసవి సెలవులు ముగియడం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పర్యాటకులు అరకులోయ అందాలను వీక్షించడానికి ఆసక్తి కనబడటం లేదు. గత వారం రోజుల క్రితం వరకు వారం రోజుల క్రితం వరకు వాహనాల రాకపోకలతో రద్దీగా కనిపించిన అరకులోయ ఘాట్ రోడ్ ప్రస్తుతం నిర్మానుషంగా కనిపిస్తుంది. ప్రధానంగా అనంతగిరి నుండి సుంకరమెట్ట వరకు ఆహ్లాదకరమైన కాఫీ తోటలు ఆనంద అనుభూతులకు లోను చేసే అద్భుతమైన సుందర దృశ్యాలు సందర్శకులకు దర్శనమిస్తూ ఉంటాయి. అయితే ప్రస్తుతం అనంతగిరి నుండి సుంకరమెట్ట వరకు పర్యటకుల వాహనాలు కానరాక వెలవెలబోతు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. దీంతో పర్యాటకుల రాకపోకలపైనే ఆధారపడి ఘాట్రోడ్లో ఇరువైపులా చిల్లర వ్యాపారాలు కొనసాగించే గిరిజనులు గత కొద్దిరోజులుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాలు జరగక,పర్యాటకులు రాక, ఫైనాన్స్ లు తీర్చలేక లబోదిబోమంటున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణము ఉన్నప్పటికీ అందాలు అద్భుతంగా కనిపిస్తున్నప్పటికీ ప్రచారం కానా రాకపోవడంతో పర్యాటకులు అరకులోయ వైపు కన్నెత్తి చూడడం లేదు. వచ్చే అక్టోబర్ వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.

## ప్రమాద భరితంగా అరకు బురద గడ్డ వంతెన

# ఆందోళనలో వాహన చోదకులు

**- పట్టించుకోని అధికారులు**



**అక్షర విజేత అరకులోయ.**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ పాడేరు ప్రధాన రహదారిలో ఎండపల్లి వలస గ్రామ సమీపంలో అరకు సంత బయలు కు వెళ్లే మార్గంలో బురద గడ్డ వద్ద వంతెన ప్రమాద భరితంగా మారి వాహన చోదకులను ఆందోళనకు గురిచేస్తుంది. ఏ రహదారిలో బురద గడ్డ వంతెన వద్ద కొంతమేరకు రోడ్డు కోతకు గురి అయి గోతులు ఏర్పడడంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహనచోదకులు,పాదచారులు ఏ క్షణం ఏ ప్రమాదం సంభవిస్తుందో అన్న భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బురద గడ్డ వంతెన మలుపు తిరిగి ఉండడంతో ప్రమాద భరితమైన గొయ్యి వాహన చోదకులకు కనిపించకపోవడంతో వారు అత్యంత వేగంగా వచ్చి గొయ్యిని చూసి వేగాన్ని అదుపు చేసుకోగలుగుతున్నారు. ఇలా వేగన్ని నియంత్రించలేని వారు ప్రమాద బారిన పడుతున్నారు. ఆయిన అధికారులు ఎందుకు పట్టించుకోవడం ఎందుకు పట్టించుకోవడంలేదని అర్థం కావడం లేదని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. బురద గడ్డ వంతెన వద్ద కోతకు గురైన గొయ్యి వద్ద ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో అరకు లోయ అందాలను వీక్షించడానికి వచ్చే పర్యాటకులు అక్కడ పెద్ద గొయ్యి ఉందని తెలియక తికమగపడుతూ ప్రమాదాలకు గురి అవుతూ వస్తున్నారు. అదేవిధంగా స్థానికులు సైతం అక్కడ గొయ్యి ఉందని తెలిసినప్పటికీ డౌన్ కావడంతో వేగాన్ని నియంత్రించలేక అడపాదడపా ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. ఇప్పటికైనా రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి తక్షణమే బురద గడ్డ వద్ద ఏర్పడిన గొయ్యిని పూడ్చాలని, అంతకుముందు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రయాణికుల ప్రాణాలను పరిరక్షించాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడ్పాటు ఇవ్వడమే వాసవి క్లబ్ లక్ష్యం

**- ఎల్ వి సతీష్ కుమార్**

**- డైరెక్టర్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్**




**అక్షర విజేత కోటనందూరు.**



సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడ్పాటు ఇవ్వడమే లక్ష్యంగా వాసవి క్లబ్ పనిచేస్తుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సతీష్ కుమార్ అన్నారు.కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు వాసవి క్లబ్ సంస్కృతి కోటనందూరు పలు సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్ వి సతీష్ కుమార్, కటకం రత్నకుమారి కడిమిచెర్ల భాను ముఖ్యఅతిథిలుగా విచ్చేశారు. వాసవి క్లబ్ చైర్మన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలగా వెంకటకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. మాజీ సైనికుడు కోన యర్కయ్య కు ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో పాల్గొన్న మరో సైనికుడు చుక్కల విజయ్ లకు ఘన సన్మానం చేసి మెమెంటోలు బహుకరించారు. మానసిక వికలాంగుడు ప్రగడ దుర్గా కిషోర్, మరో వికలాంగుడు అంకారెడ్డి నాగబాబు లకు ఘన సన్మానం చేశారు. చెప్పులు కుట్టుకునే కార్మికుడు గంటేడ అప్పారావు (యిర్మియా) కు ఘనసన్మానం చేసి మెమెంటో టూల్ కిట్టు బహుకరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1000 లీటర్ల వాటర్ ట్యాంకు ను బహుకరించారు. ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన బత్తుల హరిణికి వాసవి క్లబ్ వారు 5000 రూపాయలు బహుకరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా, స్నేహం, నాయకత్వం లక్షణాలు అలవర్చుకొని పేదవారికి సహాయ సహకారాలు అందిస్తామని అలాగే ఈ సంవత్సరం కూడా డాన్ టు డస్క్ 2025 ద్వారా రెండు రోజులు సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి సత్కరించుకుంటామని తెలియజేశారు. వాసవి క్లబ్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణారావు ను వచ్చిన అతిథులు సత్కరించగా, ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధులకు, హై స్కూల్ చైర్మన్ చందక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు జీకే ఎస్ ఎస్ అప్పారావు లను ఘనంగా సత్కరించి మేమెంటోళ్లు అందజేశారు. మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ పాలూరి తాతీలు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా రాజబాబు కోటనందూరు మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, కొల్లూరు వీరబాబు, బత్తుల వెంకన్న బాబు, పోలిశెట్టి శ్రీను, మాటూరి సూర్యనారాయణ, పోలిశెట్టి రాజశేఖర్, కోటనందూరు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడకారులకు ఆర్థిక సాయం



**అక్షర విజేత అరకులోయ.**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని బొందుగూడ గ్రామ క్రీడకారులకు సర్పంచ్ పెట్టేలి సుస్మిత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆర్థిక సహాయం లేక వివిధ కారణాలతో వ్యవసాయ పనులకు పరిమితమవుతూ తమ ప్రతిభను చీకటమయం చేసుకుంటున్నారని ఆమె వాపోయారు. అటువంటి క్రీడకారులకు ప్రోత్సాహానిచ్చి వారిలో ప్రతిభను వెలికి తీయాలన్నా సంకల్పంతోనే తన వంతు సహాయంగా క్రీడాకారులకు క్రీడ సామాగ్రి తో పాటు ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. సర్పంచ్ ఔదార్యానికి క్రీడకారులు మురిసిపోతు ఆమె సహాయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

# జనసేన పార్టీ పేద ప్రజల పార్టీ సువర్ణరాజ్



**గోపాలపురం అక్షర విజేత**

గోపాలపురం మండలం కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన దేవి అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చనిపోయింది. ఆవిడ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని జనసేన గ్రామ కమిటీ దృష్టికి రాగా వెంటనే స్పందించిన జనసైనికులు సుమారు 10,000(రూ) ఆర్థిక సాయం ఆదివారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చా ర్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు చేతుల మీదగా దేవి కుటుంబానికి అందించడం జరిగింది. ప్రజలకు అండగా ఉండేది జనసేన పార్టీ అనే సువర్ణరాజ్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోసినా గణపతి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రగడ రాంబాబు , గౌరవ అధ్యక్షులు చిలక వెంకన్న , జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో

# ఉపాధి కల్పన అభినందనీయం

**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**

వైద్య రంగంలో ఎంతోమంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఆదివారం నిర్వహించిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులకు ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించిన జ్యోతి సంస్థ నిర్వాహకులు దత్తు వెంకటేశ్వరరావును అభినందించారు. ఎం.బి.బి.ఎస్., ఎమ్మెస్ వంటి ఖరీదైన చదువులు ధనికులకు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు నర్సింగ్ రంగంలో అవకాశం కల్పించారని అన్నారు. గత మూడు దశాబ్దాలుగా వేలాది మంది విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన నర్సింగ్ విద్యను అందించటం అభినందనీయమన్నారు. రాజకీయమంటే ప్రజలకు సేవ చేయడమే అనే దృక్పథంతో తాము పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కుల మతాలు రాజకీయాలకు అతీతంగా ఎవరికి ఏ అవసరం వచ్చినా సేవా దృక్పథంతో పనిచేస్తున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాసేవకే వినియోగించాలనే దే తన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో జ్యోతి ఎడ్యుకేషన్ సొసైటీ దత్తు వెంకటేశ్వరరావు నర్సింగ్ విద్యార్థిని లు పాల్గొన్నారు.

# మనో వైకల్యంతో కొట్టు

**-జనసేన నాయకులు**

**-చిల్లర'కొట్టు'మాటలు వద్దు**

**-అవినీతి అనకొండ కొట్టు**

**-పద్ధతి మార్చుకోకపోతే ఇంటిని ముట్టడిస్తాం: దళిత నాయకులు**

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:(తాడేపల్లిగూడెం)




అధికారాన్ని కోల్పోవడం నాయకులు కార్యకర్తలు దూరం కావడం ప్రజలు పట్టించుకోకపోవడంతో మతిస్థిమితం లేని మాటలతో మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మనోవైకల్యంతో బాధపడుతున్నారని జనసేన నాయకులు పేర్కొన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జనసేన పార్టీ పట్టణ గౌరవాధ్యక్షులు అడబాల నారాయణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పై నిరాధార ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. నిధులు లేకపోయినప్పటికీ తన సొంత సొమ్ముతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యేను విమర్శించడం అవగాహన రాహిత్యమన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని, ఈతకొలను, అంతర్ క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయడంతో పాటు తాడేపల్లి గూడెం, పెంటపాడు మండలంలో రహదారుల నిర్మాణాన్ని చేపట్టిన విషయం కొట్టుకు తెలియకపోవడం విచారకరమన్నారు. నియోజకవర్గ చరిత్రలోనే అత్యంత అవినీతిపరుడుగా కొట్టు చరిత్రకు ఎక్కుతాడని ఆయన ఎద్దేవా చేశారు. పైబోయిన రఘు మాట్లాడుతూ కొట్టు సత్యనారాయణ రాజకీయం మొదలుపెట్టినప్పటి నుంచి తనకు తెలుసని అన్నారు. వ్యవస్థలు ఎక్కడైనా కట్టపరంగా కొన్ని సమస్యలు ఎదురైతే వాటిని రాజకీయాలకు ఆపాదించడం తగదు అన్నారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే పై సహకరిస్తున్న కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మపై కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన ఖండించారు. అవినీతిపరుల జాబితాలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి తరువాత స్థానం కొట్టు కే దక్కుతుందన్నారు. జనసేన జిల్లా అధికారి ప్రతినిధి సజ్జ సుబ్బు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే జన సైనికులు చూస్తే ఊరుకోరని హెచ్చరించారు. అవినీతి అనకొండ మచ్చలేని నాయకుడిపై విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు. గతంలో కోడిపందాలలోను, మద్యం షాపుల్లోనూ అవినీతికి పాల్పడిన కొత్త సత్యనారాయణ వేరొకరిని విమర్శించడం తగదన్నారు. దళిత నాయకులు చాపల రమేష్ మాట్లాడుతూ ఇప్పటికైనా కొట్టు సత్యనారాయణ తన పద్ధతి మార్చుకోకపోతే దళితులంతా కలిసి ఆయన గృహాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెంటపాడు మండల పార్టీ అధ్యక్షుడు పుల్ల బాబి, నీలపాల దినేష్, ఎంట్రపాటి రాజు, పాలూరు వెంకటేశ్వరరావు, గుండు మోగుల సురేష్, పై బోయిన వెంకట్రామయ్య పాల్గొన్నారు.

## మంజూరైన పనులకు భూమి పూజ హాస్యాస్పదం

**- ఏఎంసి మాజీ చైర్మన్ సంపత్ కుమార్**



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**

వైసిపి ప్రభుత్వ హయాంలో తాడేపల్లిగూడెం నియోజవర్గంలో మంజూరైన పనులకు తిరిగి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భూమి పూజ చేయడం హాస్యాస్పదంగా ఉందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ ఎద్దేవా చేశారు. తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం లో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు హరిబాబు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అది జనసేన నాయకులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సూర్పన రామకృష్ణ మాట్లాడుతూ గతంలో కొట్టు సత్యనారాయణ చేసిన అభివృద్ధి పనులు ప్రజలందరికీ తెలుసని అసలు అభివృద్ధి చేయలేదు అనడం జనసేన నాయకుల అవివేకమన్నారు. సమావేశంలో కామన రంగబాబు, శ్రీనివాస్, తమ్మిశెట్టి రఘు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.